
కీర్తనలు
భక్తి,జ్ఞాన భజనలు,పాటలు
లక్ష్మీ శారదా గీతములు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010002814


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

శ్రీశారదాగీతములు

అను

స్త్రీల పాటలు.

రచయితలు.

శ్రీ॥ గిడుగు లక్ష్మీకాంతమ్మ,

శ్రీ॥ జొన్నలగడ్డ శారదాంబ.

ప్రకాశకులు

గిడుగు నరసింహము

పెనుగొండ,

పశ్చిమ గోదావరి జిల్లా.

ముద్రితము

విషయ సూచిక.

[శీవా

తప్పుల పట్టీ.

పుట	చరణము	తప్పు	ఒప్పు
1	1	శారద-గీతములు	శారదా-గీతములు.
20	9	వర్ధిల	వర్ధిల్ల
35	1	నా వేణు	మా, వేణు.
,,	3	బెటెదను	బెట్టెదను.
40	5	శుభకరంబా	శుభకదంబా.
58	2	లోలామా	లలామా.
60	2	సగుణాపేతకు	సుగుణోపేతకు.
89	6	మృచ్యు	మ్రుచ్చు.
89	15	చాపకరణీ	చాపకరణి.
		లక్ష్మిశారదాది	లక్ష్మీశారదాది

విజ్ఞప్తి.

1. ప్రచారమునందు, పలువిధ్ధములగు గీతములు, కృతులు, తత్వములు, మొదలగునవి లేకపోలేదు. అయినను భక్తిరసభావ ప్రభావోపేతములై, నిత్యకృత్యోప యుక్తములై, హృదయానందకరములగు గీతాలంకారములు, భాషాయోషామ తల్లి కింకెన్నిటినిచ్చినను, రసగ్రహణ పారీణులకానందదాయకములే యని మా యభిప్రాయము. ఆంధ్రభాషామ తల్లికిట్లు మా శక్త్యనుసారము సేవజేయుటయు, అస్మన్మనోభావ ప్రేరితములైన గీతములను మా సోదరీమణుల యుపయోగార్థ మిచ్చుటయు, నీ చిన్ని గ్రంథమును ప్రచురింప మమ్ము ప్రేరేపించినది.

2. ఇందలి గీతములు మా స్వానుభవ మనోభావ జనకములు. భక్తిజ్ఞానహితబోధకములు. హిందూబాలికా సుందరీమణుల కత్యంతోపయుక్తముగను, మనోల్లసితములుగను నుండగలవని మా నమ్మకము.

3. గీతములను పాడుటకు తగు వరుసలను, చాలాభాగము స్వరములను కూడ నిచ్చియున్నాము. కొద్దిప్రయత్నముతో చక్కగ పాడగల్గుట కవకాశముల నిచ్చియున్నాము. మా సోదరీమణుల నిత్యోపయోగార్థము సతనోచితములగు,

పూర్వకవి విరచిత శ్లోకములను కొన్నిటిని యనుబంధము నందు బొందుపఱచి యున్నాము.

4. ఈ, మాచిన్ని గ్రంధమునందుగల గీతములను మా సోదరీమణు లత్యాదరముతో గ్రహింతురు గాక!

చ॥ విమల, సుధీవి, శారదలు॰విశ్రుతకీర్తులు, భక్తితత్పరుల్।
సముచితభావశో,భితులు॰సత్య సుశీలురు, నీతికోవిదుల్।
రమణులు, సాధు శ్రీయుతలు ॰ రంజిత, సంతసమొప్పనీ
పదా। లమరగ బాడుకొన్న,నదె ॰యాదరమున్ కదు
సంతసంబగున్॥

పెనుగొండ.
1—2—1931.

బుధజన విధేయలు,
శ్రీమతులు లక్ష్మీశారదలు.

శ్రీ

లక్ష్మీ-శారదా
స్తుతి
పద్య రత్నావళి.

సరస్వతీ స్తోత్రము.

చ॥ కరుణను జూడుమమ్మ, మము ♦ గాఢపుకూర్మిని, గావు
మమ్మ, మా। పరసుగుణాకరీ వనుచు ♦ వారక సేవలు
జేతుమమ్మ, నీ। వరమరలేక మమ్మెపుడు ♦ నాదరమొ
ప్పగ జూడుమమ్మ, ఓ। పరమదయాకరీ, సుజన♦పావని,
మానిని, భారతీమణీ॥

ఉ॥ చక్కని చుక్కవోగదవె ♦ చల్లనితల్లి, కృపామతల్లినా।
మక్కువజూడగా గదవె♦ మంజుల వాగ్విభవంబునీగదే।
చక్కని భావయుక్త పద ♦ సౌరభశోభిత సొంపునీగదే।
వాక్కులవాణి, వీణకర ♦ పల్లవపాణి, సుమంజుభాషిణీ॥

ఉ॥ భావములందగా, మధుర♦భాషణముల్ దయసేయుమమ్మ
ఓ। పావని, నీదుపాదముల♦బాయక నెప్పుడు గొల్చుచుం
దు, నిన్। భావమునందు నిల్పుకొని♦భక్తిగ సేవలు జేతు

మెప్పొదున్,। భావపదాంచిత స్ఫురణ ♦ భాసురభాషల
నిమ్ము, భారతీ॥

ఉ॥ ప్రీతిగ జూడుమమ్మ, నిను ♦ ప్రేమను బిల్చితిమమ్మ,
మా మదిన్,। యాతతభక్తి గొల్చెదము ♦ యాదర మొప్ప
గ గారవింపుమా,। నీతనయుల్ సదామదిని ♦ నెమ్మిభజిం
చెదరమ్మ నిన్ను, ఓ। గీతివిశారదా, విమల ♦ కీర్తి సుశో
భిత, భారతీసతీ॥

ఉ॥ పాలన జేయుమమ్మ మము ♦ భారతి, మాదగు వాక్కునం
దునన్,। లీలగ నుండుమమ్మ, యవి ♦ లీలగ బల్కగ జే
యుమమ్మ, మా,। యాలనలందు మమ్మ, యిక ♦ యా
లసమెందులకమ్మ, నీదరిన్,। దాలిచి గావుమమ్మ, దయ ♦
తెప్పక జూపుమ భారతీసతీ॥

ఉ॥ అమ్మ నినేదలంచితిని ♦ యాదర మొప్పగ జూడుమమ్మ,
నే। నిమ్మహిలో నినుం గరిము ♦ నిమ్ముగ నమ్మితి నా
మదిం, సదా। నమ్మి భజించితిం, వినుమ ♦ నా మొడ
నీదగు, ప్రేమ జూపుమా। అమ్మ కృపాకదంబవు గ ♦ దమ్మ
ద,యాంబుధి రత్నమీవెగా॥

ఉ॥ మంజులభాషిణీ నిను స ♦ మంజసలీల దలంచితిం మదిన్।
కంజదళాయతాక్షి యిదె ♦ గైకొను మంజలి. నాదునాలు
కం రంజితలీల నిల్చి, విమ ♦ లంబగు పల్కుల జిల్కుమ

మ్మ, నన్। రంజిల జేయుమమ్మ, కవి♦ రాజ విరాజిత,
భారతీసతీ॥

ఉ॥ హస్తమునందు వీణయును♦ హారము కంఠమునందునున్ ,
సదా పుస్తకపాణ్వైవె, విబుధపూజిత, సేవిత, పూవుబోణి,
మా।చిత్తములందు నిల్పెదము,♦జేర్పుమ సోదరి, నీలవేణి,
మాహస్తము లిందుమోడ్చితిమి ♦ అమ్మ దయామతి,
భారతీసతీ।

శా॥ భాషాప్రౌఢి మొకింతలేదు ఘనమౌ♦భావంబులుంగా లేవు,
యు। న్వేషింపంగ కదుప్రజ్ఞలేదు ♦ వినుమీ వేషంబు, నీ
సారభో। ఛ్వాసంబున్ కడుపర్విజ్వరిల్లి మదినా ♦ వేశింప
పద్యంబులన్,। భాషింపంగ, మదినిచ్చగల్గి, లిఖియిం♦పన్
జాలితింగా, భారతీ॥

ఉ॥ ఉల్లమురంజిలుంగా, నిజమ♦నోల్లసభావ సమంజసంబులున్,
సల్లలితాస్వభావరస♦సౌరభ, శోభలమించు వాక్సుధం,।
బల్లనజిల్కు పల్కులను♦నందగజేయగ, లక్ష్మిశారదల్,।
తల్లి, కృపామతల్లి, నినుదల్చుచు నుందురు గాదె, భారతీ॥

—◆ లక్ష్మీ స్తోత్రము. ◆—

శా॥ మాతా బ్రోవుమ, మాదుకల్ప కుజమా◆మత్తేభయానా సదా। నాతీ,గావుమ నీసుతేఁ కరుణతో ◆నారాయణీమాధవీ। దాతా, శ్రీయుతరంజితా, శ్రితదయా◆దాతా మనోల్లాసితా। మాతా, మమ్ములగావరావె,దయతో◆మాతా జగత్సేవితా॥

మ॥ కమలంబందున నుద్భవించితివిగా◆కంజాయతాక్షీరమా రమయంచున్ సురలెల్ల నిన్ను మది ను◆ల్లాసంబుగా గొల్వగన్। క్షమగై సేయుమటంచు గొల్చెదము, శ్రీ◆ సత్యస్వరూపీదయన్। మము గాపాడుమ, మాత,యో, మునినుతా◆మాతా జగత్సేవితా॥

చ॥ శ్రితజనపావనీ, విమల◆ శ్రీకరి, శ్రీధరి, యాదరింపుమా,। నతులొనరింతు రమ్మ, నిను◆నమ్మిన సేవకులమ్మ, నీదయన్,। సతతము గోరిరమ్మ, మది◆ సంతతభక్తిని గొల్తు రమ్మ, నీ। వతులిత శ్రీలనీయ, భవ◆ దాశ్రితలే, యిఁ లక్ష్మిశారదల్॥

—◆ శ్రీ కృష్ణ స్తోత్రము. ◆—

శా॥ నేరంబేమి యొనర్చితిన్, వరగుణా◆నీరేజపత్రేక్షణా, భారంబంతయు నీదెగా,దయకరా◆భద్రాకరా, శ్రీకరా

కారుణ్యాంబుధి, గావవే, గుణనిధీ♦గాంభీర్య దర్పాంబుధీ
ఏరీ నీసరివారు లేరికను, మా♦కీ రేడు లోకంబులన్॥

శా॥ శ్రీకృష్ణా, కరిరాజమిత్రవరదా ♦ శ్రీద్వారకాధీశ్వరా,।
లోకంబంతయు నీవెగా, గుణనిధీ♦లోకేశ్వరా, శ్రీధరా,।
నాకాధీశ్వర సన్నుతా, మునినుతా♦ నారాయణా, యచ్యుతా। నీకే మొక్కితి, నన్నుగావుమనఘా♦ నీసేవ జేతున్ సదా॥

ఉ॥ ఫాలమునందు కస్తురియు ♦ బాదములందున గజ్జలున్,
సదా। కేలను కంకణంబులును♦కేళిగపింఛము జిందులాడగన్,। మేలుగ గొల్లకన్నియలు ♦ మెప్పునజూడగ నృత్యమాడుచున్,। ఖేలనమాడుచున్ మిగుల♦గేరుచు నొప్పెడు కృష్ణుగొల్చెదన్॥

చ॥ గళమున హారముల్ గదల♦కంజదళాక్షుల యిండ్లలోపలన్,। కలకల నవ్వుచున్, పెరుగు♦కడ్వల దండిగ గ్రుమ్మరించుచున్,। చెలువుగ వెన్నముద్ద, నర♦చేతను నుంచుక, చెందునాడుచున్,। ఘలుఘలు గజ్జలందియలు♦ఘల్లననాడెడు, గృష్ణుగొల్చెదన్॥

చ॥ శ్రితజనపావనా, విమల ♦ శ్రీధర, యాదరింపుమా,।
నతులొనరింతురయ్య, నిను♦ నమ్మిన సేవకులయ్య నీదయన్,। సతతము గోరిరయ్య, మది♦ సంతతభక్తినిగొల్తురయ్య, నీ। వతులిత శ్రీలనీయు, భవ♦దాశ్రిత, లీయిల, లక్ష్మి శారదల్॥

శ్రీ రాజరాజేశ్వరీ దండకము.

శ్రీ రాజరాజేశ్వరీ, కాశికాధీశ్వరీ, దేవదేవేశ్వరీ, ధర్మ నిష్ఠాకరీ, లోకరక్షాకరీ, గౌరికాత్యాయనీ, మాత, దాక్షా యణీ, తల్లి శ్రీపార్వతీ, నమ్మితిన్, గొల్చితిన్, నిన్ సదా సేవింతు, నిన్ సదాపూజింతు, నిన్ సదా నేదల్తు, నీదయన్ జూపుమా, నీదరిన్ జేర్చుమా, సత్యసంధాయనీ, సత్యస్వ రూపిణీ, నిత్యసంతోషిణీ, సర్వసౌఖ్యంబులున్, చాలగా విద్యలున్, మాకిమ్ము మాతల్లి, మాపయిన్ కృపజల్లి, మాతల్లి నీవెగా, సౌభాగ్యముల్ గూర్చి, సత్యంబుచేకూర్చి, ధైర్యంబు మాకిచ్చి, శాంతి తేజంబులున్, నిత్యసంతోష ముల్, గూర్చుమో మాతల్లి, దివ్యతేజోమయీ, కీర్తివిస్తారిణీ జ్ఞానసంధాయనీ, దీనమందారమా, మామకాధారమా, సర్వభూతంబులున్, జంతుజాలంబులున్ నీశక్తిచే గాదె, నిత్యంబు వర్ధిల్లుచుండున్, మహాయోగమాయా మహాదివ్య తేజా, సదాయజ్ఞరక్షా,సదాశిష్టరక్షాకరీ, భవల్లక్ష్మీస తీరక్ష ణాదీక్ష .శ్రీశారదా, రక్షణాదక్ష, ప్రత్యక్షమాహేశ్వరీ యాదిగర్భేశ్వరీ, సకలభువనేశ్వరీ, పార్వతీ,శాంకరీ, శుభకరీ, జయకరీ, నమస్తే నమస్తే నమః॥

శ్రీ లక్ష్మీశారదలు.

భా ర త - స్త వ ము.

"తల్లీ యిపుడే పోవుచున్నా-సీతా-రాముల నిటకూ" అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. మాతాభరతా ♦ మాతాగానుమా♦ జోహారూ ♦ లివె
వైగైకొనుమా |మాతా|

అనుపల్లవి:—

శాంతసుస్మితవద ♦ నోజ్వలవిలసిత ♦ శశిరభూషితయా
నోతల్లి |మాతా|

చరణము:—

2. చారుశారదా ♦ చంద్రికాద్యుతులతో ♦
నీరదశ్యామా భ్ర ♦ రుచిర దీప్తులతో ♦
రంగద భంగతరంగ ♦ సమన్విత ♦
తరళ తరంగిణీ ♦ యుతహా మాతా |మాతా|

3. హీరాళీనిభ ♦ తారాళీయుత ♦
నీలనిర్మల ♦ నభోవితా నద్యుత ♦
విపులరత్నాకర ♦ మేఖల పరివృత ♦
విలసితమగు నో ♦ భారతమాతా |మాతా|

4. పుష్పఫలాన్విత ♦ వృక్షరాజముల ♦
మధురమంజుల ♦ శకుంతగానముల ♦
కుసుమసారభాన్విత ♦ మారుతముల ♦
పులకితవతియా ♦ భారతమాతా |మాతా|

5. పూతకాంత ♦ శమంత సమన్విత ♦
వీతరాగశా, పాయుధ ♦ విలసిత ♦
శాంతి ప్రశాంతి ♦ నిలయవనాన్విత ♦
ఖ్యాతిత యగు నో ♦ భారతమాతా |మాతా|

6. నిగమ సముదయ ♦ ధ్యానముఖరిత ♦
ధరాధర సుందర ♦ దరీవిలసిత ♦
గగన చుంబిత ♦ నగవిరాజిత ♦
విపులో జ్వలయుత ♦ భారతమాతా |మాతా|

7. విద్వజ్జన శూర ♦ శిఖామణి విలసిత ♦
సాహిత్య సల్లలిత కళాన్విత ♦
స్వార్థత్యాగ ♦ మహాశయ శోభిత ♦
ప్రభావతియా నో ♦ భారతమాతా |మాతా|

8. విశ్వఫాల ♦ విలసిత ప్రభాన్విత ♦
రత్నగర్భ భూక్రాంత ♦ సమన్విత ♦
సుందర సస్య,వసుంధర శోభిత ♦
విలసితయగునో ♦ భారతమాతా |మాతా|

9. మహిత హేమద్యుతి ♦ మణిగణభూషిత ♦
రాజితగుణమణి ♦ రంజిత శ్రీయుత ♦
లక్ష్మీశారదనుత ♦ హైమవతీ నిభ ♦
కాంతామణియుత ♦ కాంతాభరతా |మాతా|

శ్రీ లక్ష్మీశారదలు.

శ్రీ

లక్ష్మీశారద-గీతములు.

ప్రథమ భాగము.

1. గణేశ ప్రార్థన.

"మంగళం జనంగ వైరి-యుంగ శాగొనంగదే"-అను పాటవరస.

పాట.

ప॥ 1. వందనంబిదే, గణేశా ♦ ఇందు ధరసునందనా ♦
ఇదే ఎఎఎఎ-నా,వందనంబునందుమా-నీ,యిందుధర,సునందనా

అ॥ నారాయణనామమంత్రం ♦ నమ్మిభజించితి-నా
అఅఅఅ ♦ వందనంబునందుమా ♦ ఇందుధర సునందనా.

2. అందముగ నుండ్రాళ్లునీకు ♦ ముదుగా నేనుంచితీ
ఇందీవరశ్యామాంగితనయ♦పొందుగా భుజింపుమా ♦
న అఅఅఅ వందనంబులందుమా.

3. పంచదారా ♦ మంచీపాలూ ♦ యెంచి నీకిదె నుంచితీ.
పంచభక్ష్యభోజ్యములను ♦ పరమదయతొ గొనుచు ♦
స అఅఅఅ వందనంబులందుమా.

4. శరణుదయ ♦ కరుణాకటాక్షా ♦ అగణితసుగుణాకరా-
వరద, లక్ష్మీశ్వ ♦ శారదనుత ♦ వందితబుధసేవితా
న అఅఅఅ వందనంబులందుమా.

2. లక్ష్మీశ్వ, శారదస్తవము.

"సాధుజనావన రామా" అను పాట రసు.

పాట.

ప॥ జయుజయు, లక్ష్మీశ్మ♦శారదలారా♦రమణా, లా, రా♦
మా, మనసా,రా♦
మరువక గొల్చెదమమాశ్మ ♦

చరణము.

1. వీణాపాణీ ♦ వాణీపద్మజ ♦ రాణీ ♦ నీలవేణీ♦ శుకవాణీ
కల్యాణీ ♦
విద్యల నొసగు సువాణీ ♦

2. కాంతలపాలిట♦కల్పకవల్లీ♦తల్లీ♦గుణవల్లీ♦ కృపజల్లీ♦నాతల్లీ
దయను జూపుమా తల్లీ♦

3. అమాశ్మ భారతి ♦ ఆశ్రితపోషిణీ♦ అమ్మా♦ వరమిమ్మా♦
గైకొనుమా-వందనమూ ♦
వరసుగుణాకరవమాశ్మ.

4. కాంతా, రత్నాకరవరపుత్రీకరుణాసన, భరణాసీ,
చరణా శ్రితలామూా—
కరుణజూడు మాయమూ న్మ.

3. గౌ రీ పూ జ పా ట.

దర్బారు రాగము—చతుశ్రజాతి తాళము.

"రాజరాజేశ్వరీ, దేవీ, కన్యాకుమారీ" అను పాటవరుస.

స్వరము.

పల్లవి:—

రి దా ద ద, ద ప పా, ప మ మ పా, మ ప దా ప,
శ్రీ ఈ జ గ, ది ఇ ఈ, శ్వ అ రి ఈ, క అ ళీ వి,

ద ప మ గ గ రి రీ—రి గా రీ స, సా, రీ ప
శ్వే ఎ ఎ ఎ శ్వ అ రీ—క రూ ణి ం చు, మా, హే శ్వ
మ గ రి గ రి సా,
రి ఇ ఇ ఇ ఇ ఈ,

అనుపల్లవి:—

రి మ రి మ ప, ద స ద స రి స రీ, గ మా రి స సా,
కో ఒ ఒ రి న, వ అ అ అ రి ఇ కీ. కో ఓ ఒ ర్కా లీ,

స ద స ప ద ప పా, ద రి స రి, స ద స ద ద ప పా
చ్చె ఎ ఎ ఎ త అ ల్లీ- శ్రి త జ న, క అ ల్ప అ త అ ల్లీ.
పా, మ ప స, ప మ గ రి మా, గ రి సా.
నా, పు ఉ జ, లం ఉ దు ఉ మా, త అ ల్లీ.

పాట.

1. శ్రీజగదీశ్వరీ♦కాశీ, విశ్వేశ్వరీ, శరణంటి మాహేశ్వరీ ♦
కోరినవారికీ, కోర్కెలిచ్చె తల్లీ.
శ్రితజన కల్పవల్లీ, నీ, యాశ్రితల మమామ్మ, తల్లీ ♦
2. పసుపు కుంకుమచే నీ, పాదపూజ జేసేదా, పార్వతీ
గైకోగదే ♦
పాపములెల్లా దోలీ, పాలింప రావమామ్మ-
పావనీనాదూ పూజా, పొందుగా గైకొమామ్మ ||శ్రీజగ||
3. అంబశర్వాణీనీ, కర్త్యమొసగెద, అబలనునన్, గావుమా
ఆదిదేవు నీసతి, ఆనందదాయనీ
అభయదానమిచ్చి-అంబనన్ గావుమా ||శ్రీజగ||
4. బంగరుబొమామ్మ, పారుజాతాములతో, పాదముల్ పూ,
జించెదా ♦
పాదముల్ పూజించి, పావన మొందెదా,
నా, భవములానెల్లా బాపు, పరమదయానిధీ||శ్రీజగ||

5. సర్వమంగళాసీకు ♦ చందనమలదెద ♦ సర్వేశ్వరీ
గై కొనుమా ♦
సంతోషమున నీవు ♦ సకల సౌఖ్యములిచ్చి ♦
సర్వదా గావుమమ్మా ♦ సత్యస్వరూపిణీ |శ్రీజగ|

6. దక్షపుత్రిక, నీవ,నుక్షణమునన్ బొ్రిచి ♦ ప్రదక్షణము
చేకొను ♦
పక్షములుంచకు,నే ♦ లక్ష్యముతో గందూ
సాక్షాత్కరించి బ్రోవు, దాక్షాయణీమమ్మ|శ్రీజగ|

7. సృష్టిరక్షకి, నే సా ♦ ష్టాంగ మొనర్చెద దృష్టినా,
పైనిడి ♦
కటాక్షము చూపుచు, కరుణ నాపై జూపి ♦
వరముల నొసగుమా ♦ వరద కాత్యాయనీ |శ్రీజగ|

8. ఆదిమహాలక్ష్మీ నా ♦ అక్షతలందుకుని ♦ రక్షించు జగదీ
శ్వరీ ♦
లక్ష్యముతో నీ ♦ కటాక్షము కొరకై
నీ, రీక్షించుచుంటిననను ♦ రక్షింప రావమ్మ |శ్రీజగ|

9. వారిజాక్షీ నీకు ♦ వస్త్రములివిగో ♦ వందనము
గై కొనుమా ♦
వందనమంటి నమామ్మ ♦ వనితశంభుని కొమ్మా ♦
జాలముశాయక ♦ దరిశన మియ్యావమ్మా |శ్రీజగ|

10. పరమేశురాణీ ♦ పంచభక్ష్యములతో ♦ ఫలాహార
మిడితినీ ♦
ప్రేమతో గైకొని ♦ కోమలాంగీ ♦ నా ♦
కోరిక లెల్లాదీర్చు ♦ వమ్మ, భువనేశ్వరీ ॥శ్రీజగ॥

11. నీరజపాణీ ♦ నీరాంజన మిదిగో ♦ నీరజాక్షీ,
గైకొనుమా ♦
నీలకంఠురాణీ ♦ నిత్యకల్యాణీ ♦
నిత్యకల్యాణముల్ ♦ నీవొసగు మమ్మా ॥శ్రీజగ॥

12. మహాదేవురాణీ ♦ మంత్రపుష్ప మిదిగో ♦ మంగళాంబా,
గైకొనుమా ♦
మరువకు మమ్మా ♦ మధుర మీనాక్షీ ♦
కాశివిశాలాక్షీ ♦ కాంతలక్ష్మి, శారదలన్ ॥శ్రీజగ॥

4. గౌరీ - మానసిక పూజ - పాట.

దర్బారు, రాగము. గసురత్రిగతి తాళం.

(పై పాట వరుస.)

1. శ్రీ జగదీశ్వరీ ♦ కాశీవిశ్వేశ్వరీ ♦ కరుణించు,
మాహేశ్వరీ ♦
మానసికపూజ ♦ మరువక నేజేతు ♦
నీరద శ్యామాంగీ ♦ నీరజభవసఖి ॥శ్రీజగ॥

2. నాదుచేతో మందిరము ♦ పూతము గావించి ♦ నాదు
హృత్ సింహాసనమున ♦
ఆసీనగావించి ♦ వినయగరిమా ♦
పూజలొనర్చెద ♦ భక్తి సుమములతో |శ్రీజగ|

3. వినయ విధేయతా ♦ ర్ఘ్యపాద్యము లిచ్చి ♦ అనయము
సేవించెద ♦
శాంతి సత్యాభరణా ♦ లంకృతి గావింతు ♦
భువనైక పోషిణీ ♦ ముక్తి ప్రదాయనీ |శ్రీజగ|

4. పంచేంద్రియములు ♦ పంచామృత మిచ్చెద ♦ నాచిత్తమే
దక్షిణ మిచ్చెద ♦
ధైర్యస్థైర్యముల్ ♦ నా, హృదయమందిడి ♦
ఆత్మనైవేద్యము ♦ అర్పణ జేసెద |శ్రీజగ|

5. శమదమహారిద్ర ♦ కుంకుముల్ చే నిను ♦ చరణముల్,
పూజించెద ♦
సుజ్ఞానదీపము ♦ జ్ఞానసంధాయనీ ♦
సద్బుద్ధి వందనము ♦ సర్వేశ్వరీ గొనుమా |శ్రీజగ|

6. ప్రేమమాల్యములు ♦ స్వగళసీమనుంచెద ♦ ప్రీతితో
గైకొనుమా ♦
అనురాగచందన ♦ మలదెదనమ్మా ♦
సంతసవీడెము ♦ సలిపెను గైకొమ్మా |శ్రీజగ|

7. విమలగుణహారతి ♦ వినయముతో నిచ్చెద ♦ విశ్వాస
వింజామర వీచెద ♦
మోదతిలకము ♦ నీ, ఫాలమందుంచెద ♦
పండితపోషిణీ ♦ పాపసంహారిణీ |శ్రీజగ|

8. మహదానందము ♦ మంత్ర పుష్పమిచ్చెద ♦ వీక్ష
ణాక్షత లందుమా ♦
రక్షించు మమ్మా ♦ నీచరణముల్ నమ్మిన ♦
లక్ష్మీ ♦ శారదలు ♦ నీ, ఆశ్రితలేనమ్మా |శ్రీజగ|

౫. శ్రీ కృష్ణుడు.

"ఈ రమ్యనగర కేళీరస జొచ్చి కంసారి మందిర మెట్లు గాంతును."
అను పాట వరస.

స్వరము.

ప పా ప - ప దా పా - మ మా మా మ - మ పా మా
రీ గా మా - గా రీ సా - రి గా మా - రి గ మా -
మా ని నీ - ని దా పా - దా పా - ని ద నీ పా పా పా-
మా పా - రి గ మా -

పాట.

1. శ్రీకృష్ణ నీదివ్య ♦ చరణార విందములు ♦ చేరినేగొల్చు
చు నుంటినీ ♦
ఏ రీతిని ♦ దయజూచెదో ♦
న, న్నేరీతిని ♦ కరుణించెదో ♦ ।శ్రీకృష్ణ।

2. అంధకారమునందు ♦ గుందుచున్న నన్ను ♦ ఆదరించి
కరుణించవా ♦
ఆదరించి ♦ కరుణించవా ♦
న, న్నాదరింపవా ।శ్రీకృష్ణ।

3. ఏకాలమందున ♦ నీపాద పూజనే ♦ నెల్లపుడు మరువక
జేతును ♦
ఆ, కరిని ♦ గాపాడిన రీతిగా ♦
కాపాడి ♦ దారిజూపవా ।శ్రీకృష్ణ।

4. అలనాడా ద్రౌపతికి ♦ వలువలిచ్చిన రీతి ♦ వరములిచ్చి
నన్ను బ్రోవవా ♦
వరము లిచ్చి నన్ను బ్రోవవా ♦
కరుణతో నను ♦ గాపాడవా ।శ్రీకృష్ణ।

5. కాంతల గాచేటి ♦ కమలనాభ, లక్ష్మి♦ కాంతా శార
దలక్, బ్రోవవా ♦
కాంతా శారదలక్ బ్రోవవా
కరుణించవా ||శ్రీకృష్ణ||

౬. సీ తా రా ము ల సం వా ద ము

"బాల నాతో రావలదు" అను పాట వరుస.

స్వరము.

పల్లవి:—

సా స నీ స - పా ప మ మ ప -
కాం త నా తో - రా వ ల ద ఆ -
గా గా రీ స నీ స -
కాం తా ర ము నా కు -

అనుపల్లవి:—

మా మా రి మ - రి మ పా పా - మ ప ప నీ ప -
కాం తా ర ఆ - ము న నుం డ - గ ల వె నీ వు -
ప ని ని ప స స -
కాం త వి ను మ -

రీ రీ రీ - స రి మ రీ స - ని స రి సా ని -
నా తీ నీ - వ డ వు లం దు - స కు వ జా ల -
ప ని ని సా స -
వ బ ల వై వు -

చరణము:—

పా పా పా - మ ప ని పా మ - మా మ మ మా-
కాం తా రం - బై ఇ న నే మి - కాం తు ని తో -
రి మ మ పా ప -
ను ం డ నా కు -

దా ద దా ద - ప ద ని దా ప - మ ప ని పా మ -
కాం త లె వ్వ - రై ఇ న గా ని - కాం తు బా సి -
రి మ మ పా ప -
యుం డ గ ల రే -

రి మ మ మ మ రి-రి మ మ ప పా - రి మ ప ని పా -
వ ల ద ని వ ల-రిం ప కు మా - వ ల్ల భ నా -
ప ని ని స సా -
మొ ర వి ను మా -

రీ రీ రీ రి స రి మ రీ స-ని స రి స నీ-
వా రి జా క్ష కృ ప ను జూ చి-వెం ట గొ నీ-
ప నీ సా - సా స నీ స -
షా ం మ్మా - నా థ నీ తో -

పా ప మ మ ప – గా గ రి స రి నీ స –
గో ని పో ం మ్మ – నా తి ని వె ను వెం ట –
స స నీ పా మ –మ ప మా రీ రి– రి గా రీ స –
కృ పా పూ ర్ణ –ద య ఆ రా మ– ద యా లిం చి –
ని స గ రీ –
బ్రో ఒ వు మా –

పాట.

పల్లవి:—

1. కాంత నాతో రావలదు ♦ కాంతారంబునకు ♦

అనుపల్లవి:—

కాంతారంబుననుండగ ♦ గలవె నీవు ♦ కాంత చెపుము♦
నాతీ♦నీవడవులందు♦నడువజాల వబలవీవు |కాంతనాతో|

చరణములు:—

2. కాంతారంబైననేమి ♦ కాంతునితో నుండనాకు ♦
కాంత లెవ్వారైన గాని ♦ కాంతు బాసి యుండగలరె ♦
వలదని వారింపకుమా
వల్లభ నా మొరవినుమా
వారిజాక్ష కృపను జూచి ♦ వెంటగొని పోవమ్మా ♦
నాధసీతో గొనిపోవమ్మా ♦ నాతిని వెనువెంట ♦

3. ఝుంకారంబుగ వీచు ♦ జంఝూమారుతములను ♦
జానకి నీవు వినగలవే ♦ చానాకారడవులందు ♦
చరియింపగలవె నీవు ♦
నారీ, నా పలుకులు విని ♦
బాలయింటనుండి నీవు ♦ భక్తిమీర నీయత్తల
నతివా పూజింపుమా ♦ కాంత నాతో రావలదు ♦

4. జంఝూమారుతములె నాకు ♦ మలయమారుతంబులగును
మన్నించీ మారాడక మోనాథా గొనిపొమ్మా ♦
నినుబాసీ పీటనుండ ♦
జాలను ఓ ప్రాణనాథ ♦
కృపాపూర్ణ దయాచరణ ♦ మొరాలించి బ్రోవుమా ♦
వేగ నేగెదము వనముకు ♦ వినుత సుగుణ సాంద్రా ♦
నాథ నీతో గొనిపొమ్మి నాతిని వెనువెంట ♦

5. హార్యక్షంబులు నిండిన ♦ అడవి నుండ లేవంటిని ♦
అతివా నీ వెట్లుండెద ♦ వా వ్యాఘ్రుంబుల నడుమ ♦
ఎలుగుల ♦ ఏలుంగులలో ♦
ఏణాక్షీ ఎట్లుండెదో ♦
కుందరదనా గుండెదేల ♦ ఇందువదనా ఇటురమ్మా ♦
వచ్చెడిచో వేగజనుము ♦ వెలది వనములకు నాతో ♦
కాంత నాతో రమ్మి ఆకాంతారంబునకు॥

7. కీర్తన.

కాంభోజి-రాగము రూపక తాళము.

“అత్తవారింటికి-అంపించెదము నిన్ను” అను పాట వరుస.

స్వరము.

స రి గా - స రి గా గా గా - గ మ పా గ మ -
ని ఇ లా - మె ఎ ఘూ శ్యా మా - ని ఇ న్నె న ం -
ప మ గ రి గ సా -
మి న్న తి ఇ నై ఇ య్యా -

ద స రీ రీ రి - రి ప మ గ రి సా -
న అ న్నా బ్రో వు - మై ఇ ఇ ఇ య్య ఆ -

గా పా దా - సా ద సా సా - ద స రి స ని ద -
ఏ రీ నీ - సా అ ఆ టి - ఇ ఇ రె ఎ డు ఉ -

ప ద ని ద పా -
జ గ ము ల లో -

మా మా మ గ - గ పా పా ద సా-ప ద ద స ద ప-
యెం దూ న అ - లె ఏ ర అ నీ-ని ఇ న్నె ఎ న ం -
మ గ రి గ సా -
మి న్న తి న అ య్యా -

పాట.

పల్లవి:—

1. నీలమేఘశ్యామ ♦ నిన్నే నమ్మితినయ్యా ♦
నన్ను బ్రోవుమయ్యా ♦

అను:పల్లవి:—

ఏరీ నీసాటి ♦ ఈ, రేడు జగములలో
ఏరూనూ లేరనీ ♦ యెంతో, వేడితినయ్యా |నీల|

చరణము:—

2. దీనులగాచేటి ♦ దిక్కు నీవేయని ♦
మక్కువతో వేడితి ♦
దీనజనావనా ♦ దివ్య తేజోమయ
నన్నుబ్రోవుమయ్య ♦ నాపైదాది వినుమ |నీల|

3. చెన్నుమీరంగ, నీ ♦ చరణములే నమ్మితిని ♦
పాలించ రాగదే ♦
పన్నగశయన, ఓ ♦ పాప సంహార దేవ ♦
మన్నింప రావేమి ♦ మగువ రుక్మిణి గూడి |నీల|

4. వేణుగాన ప్రియ ♦ వేదవేద వేద్య ♦
విశ్వ విశ్వాత్మకా ♦
శ్రీ లక్ష్మీలోలా ♦ ఈ ♦ లక్ష్మీ ♦ శారదలా ♦
రక్షించు వేగమె ♦ పక్షివాహన, దేవా |నీల|

८. ముద్దు పాట. (మాతృప్రేమ)

"రామ-నిన్నే నమ్మినాను-నా తరమా"-అను పాటవరుస.

స్వరము.

పల్లవి:—

సా స రి - ప మ మ గ - గ రి రీ గ - రి స సా -
నీ స గు-మొ ఒ ము ఉ - ని టు జూ పు - త అ ల్లీ -
సా స - స రి - మ గ గ రి - రీ రీ గ-రి స సా -
చె ల్ల - ఇ టు - చు ఉ డు ఉ - నా చి ట్టి-త అ ల్లీ -

అనుపల్లవి:—

సా, స రి మా మ - మా మా మా - మ ప ద పా మ-
నీ, న గు మో ము - జూ డా ఎ - సం తో ఒ ష-
గ రి నా రి -
మే ఎ ము ం చు -

చరణము:—

రీ మ గ గ రి - రి గ సా స - రీ మ గ గ రి -
పు న్న మ అ - చ ం ద్రు ని - బో లు ఉ ని ఇ -
రి గ సా స - రో మ గ గ రి -
నె ఎ మో మ్ము - పొ ం దు ఉ గ అ -
ని రీ గ రి స సా -
ము ద్దె ట్టు కొ ం దూ -

సా రి, మ మ గ గ రి - రీ రీ గ - రి స సా -
నీ ము, ఖ మె ఎ న అ - శా న్ను ల - వి ం దూ -

పాట.

పల్లవి అనుపల్లవి:—

నీనగుమోము నిటుజూపు తల్లీ ♦
చల్ల ♦ ఇటు చూడు నా చిట్టితల్లీ ♦
నీనగుమోము జూడ నా ♦ సంతోషమేమందు ♦
ఇటు జూపు నీముద్దుమోము|

చరణములు.

1. పున్నమచంద్రుని ♦ బోలు నీనెమ్మోము ♦ పొందుగ ముద్దెట్టుకుందూ ♦
నీముఖమే నా కన్నులవిందు,
సర్వచింతల కెల్ల నదిమందు,
సంతసముల కెల్ల పసందు,
సకలసౌఖ్యములెల్ల నేగందు.
నీనగుమోము జూడ నా ♦ సంతోష మేమందు ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|
2. కలువరేకులబోలు కనులు జూచి తెచ్చాలు కడుపునిండునె కన్నతల్లీ ♦

నామొలక నవ్వుల చిలకతల్లీ ♦
నా ఆట పాటల పాలవెల్లీ ♦
నా మురిపెంపు ముద్దులతల్లీ ♦
ఇటుజూడు నా చిట్టితల్లీ ♦
చల్ల: ♦ నినుజూడ జాబిల్లి♦ సిగ్గొందుచున్నాడె♦ఇటుజూపు
నీముద్దు మోము |నీనగు|

౩. ఇరులను మరిపించు కురులయందము జూడ కనులపండువె
చిట్టిబొమ్మ ♦
విండ్లబోలు నీ కనుబొమ్మలమ్మ ♦
బాలచంద్రుడె నీనుదురు సుమ్మ ♦
ఇంద్రనీలములె నీయల్కలమ్మ ♦
పండు వెన్నెలలె ♦ నీనవ్వులమ్మ ♦
నాచిన్ని చల్లమ్మ ♦ నాభాగ్యరాశివమ్మ ♦ ఇటుజూపు
నీముద్దుమోము |నీనగు|

4. నిద్దంపు చెక్కిళ్లు అద్దంబులను మించు ముద్దెట్టుకొన
కందు నౌర ♦
అమృతంపు నిలయంబె నీనోరు ♦
తిలపుష్పమె నీముక్కుతీరు ♦
చిల్కపల్కులె నీపల్కు సౌరు ♦
మత్తిపండె నీగడ్డంపుతీరు ♦
చల్ల! శ్రీకారములబోలు తల్లీ నీచిరిచెవులు ♦ ఇటుజూపు
నీముద్దుమోము |నీనగు|

5. చెఱకు కోలలబోలు చేతులివ్వవమ్మ ♦ ఎత్తుక
ముద్దాడుతాను ♦
పగడంపుతీవలె చిట్టిౘ్రేళ్లు ♦
మంచిముత్యాలె నీముద్దుగోళ్లు ♦
పద్మపత్రములె నాతల్లికాళ్లు ♦
తాబేళ్ళమించు నీమీగాళ్లు ♦
చల్ల ♦ పదియారవవన్నె బంగారమే వొళ్ళు ♦ఇటుజూపు
నీముద్దుమోము |నీనగు|

6. నీయీడువారిలో నినుబోలువారి నేనెందునుగానలేనమ్మ♦
నీ సుందర మేమందునమ్మ ♦
లావణ్య లతికాగదమ్మ ♦
నానోముల పంటాగదమ్మ ♦
నాపెన్నిధానము నీవెసుమ్మ ♦
చల్ల♦నిన్నూజూడక నేను నిముసము మనజాల నిటుజూపు
నీముద్దుమోము |నీనగు|

7. కలకండమునకన్న ♦ ఖర్జూరమునకన్న ♦ కడుతీపి నీముద్దు
నాకు.
పనసతొనలకన్న తీపినాకు ♦
ద్రాక్షఫలముకన్న తీపినాకు ♦
ఇక్షురసముకన్న తీపినాకు ♦
జుంటుతేనెకన్న తీపినాకు ♦

తల్లి ♦ ఈమధురంబులకు మించు ♦ మధురంబు నీవమ్మ
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

8. ఆయురారోగ్యంబు లవ్వారిగా సకలసౌభాగ్యములు
గల్గనీకు ♦
నిన్ను కాత్యాయనీ బ్రోచునమ్మ ♦
నీకు సర్వసౌఖ్యము లిచ్చునమ్మ ♦
నీవు దినదినము వర్ధిల్లుమమ్మ ♦
నాకు మోదంబు చేకూరునమ్మ ♦
తల్లి ♦ శార్వాణి కృపతోడ దయజూడగలదమ్మ ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

9. రాజారాజేశ్వరి ♦ రమణీ, మహాలక్ష్మి ♦ వాణ్ణిపద్మజు
రాణ్ణి బ్రోచి ♦
నిన్ను వర్ధిల్ల జేసేదరమ్మ ♦
ఇచ్చు, విద్యాబుద్ధులు, శారదాంబ ♦
కూర్చు శుభముల ♦ నలశ్యామలాంబ ♦
జేయు వీరమాతను కాళికాంబ ♦
మెరపించు నిన్ జగతీ జగదాంబ ♦
మాత ♦ లక్ష్మీకాంతా ♦ నీకు ♦ ఆశీస్సులా నిచ్చు ♦
ఇటుజూపు నీముద్దుమోము |నీనగు|

9. ఈశ్వర ప్రార్ధన.

—♦—

పై పాటవలెనే-వరస.

"రామ-నిన్నే వర్ణింప నాతరమా"-అను పాటవరుస.

పల్లవి:—

1. ఈశ ♦ నిన్నే నమ్మితి పార్వతీశ ♦
ఆహా ♦ పన్నగభూష ♦ శ్రీ, పార్వతి హృదయేశ ♦ నిన్నే
నమ్మితి పార్వతీశ ♦

చరణము:—

2. కైలాసగిరివాస కాశీ శ్రీవిశ్వేశ ♦ నీకే వందనమంటి, నీశా ♦
సరగున నన్నుబ్రోవుమీశ ♦
ప్రమదాది గణములతోడ ♦
పరమేశ్వరితో గూడి వేగ ♦
ఆహా ♦ కాశీవిశ్వనాథ కరుణింపు మోదేవ ♦ నిన్నే నమ్మితి
పార్వతీశా |ఈశ|

3. సాంద్రమదనము చేయ, సర్వేశ్వరా నీవు ♦ కాలకూటంబు
కంఠంబునందు ♦
ధరియించి, సురల బ్రోచినావు ♦
పరమాత్మవై వెలుగుచున్నావు ♦
పరమపావన, ఈశా, జగదీశా ♦

నీపాలబడితీనయ్యా ♦ పాలింపు మోదేవ ♦ నిన్నే నమ్మితి
పార్వతీశ |ఈశ|

4. ఘోరపాపములచె ♦ కూలబడితి నాదు ♦ పాపమ్ము
లెడజిమ్ము మీశ ♦

అంధకారమ్మున జిక్కితీశ ♦
దరిజేర దారి జూపు మీశ ♦
కరుణింపుమా ♦ యుమామహేశా ♦

ఓ ♦ అర్ధనారీశ్వర ♦ అఖిల లోకాధార ♦ నిన్నేనమ్మితి
పార్వతీశ |ఈశ|

౫. పాపసంహారదేవ ♦ భక్తుల హృదయేశ ♦ పాలింపు మో
పరమేశ ♦

నీ పద పద్మములే నమ్మితీశ ♦
సతతంబు నిన్నె గొల్తుమీశ ♦
దీనజనుల రక్షణమీవె ఈశా ♦

ఈ లక్ష్మీశారదలను ♦ రక్షింపుమోదేవ♦ నిన్నేనమ్మితి
పార్వతీశ |ఈశ||

10. శ్రీ ర ఘు రా మ కీ ర్త న.

"పావనరామనామ సుధారస పానము జేసెదన్నటికో"-
అను పాటవరుస.

1. శ్రీరఘురాముని సేవలుచేసి ♦ చింతలు బాయుడి
నరులారా ♦
పరమపావనుని, భక్తితో కొలిచి ♦ పావనమొందుడి
జనులారా ||శ్రీ||

2. అనిత్యమగు ఈ సంసారంబున♦ఆశలు జెందీ యుండకుడీ
అనయము ఆ నారాయణునీ ♦ గను డానందముతో
నరులారా ||శ్రీ||

3. పరమపురుషునీ ♦ భవ్యచరితునీ ♦ పలుమారులు
తలపోయండీ ♦
పలుమారులు చి ♦ త్తంబున దలచుచు ♦ పాదసేవలు
చేయండీ ||శ్రీ||

4. కరుణాకరునీ కమలనాభునీ ♦ కరయుగములచే
మ్రొక్కండీ ♦
కరుణించీ కౌశల్యానందనుడు ♦ కైవల్యము దయ
చేయుజుడీ ||శ్రీ||

5. రమాకాంతుని ♦ రాజీవనేత్రుని ♦ రఘురాముని
పూజించండీ ♦
లక్ష్మీనాథుడే మనలకు ప్రాపని ♦ లక్ష్మీశారదల
మనవివినుడీ ||శ్రీ||

11. ర ఘు రా మ స్త వ ం.

"రాదేగోవింద కృష్ణా"-అను పాటవరుస.

1. శ్రీరామచంద్ర భజే ♦ సీతాపతి రామభజే ♦
నారాయణ నమ్మియుంటి ♦ నాలింపుము రామభజే ||శ్రీ||
2. రాతిని నాతినిజేసి ♦ ఒంజిల్లా జేసినావు ♦
ఈ నాతిని బ్రోవగ నీ ♦ కేటి పంతాము రామ ||శ్రీ||
3. శరణన్న విభీషణుని ♦ చేరీ రక్షించినావు ♦
నీ, చరణములే నమ్మియుంటి ♦ జేరీరక్షించు రామ||శ్రీ||
4. ఇనకులతిలక, నా ♦ ఈప్సితముల దీర్చురామ -
కనకాంబరాధార ♦ కౌసల్యాపుత్ర రామ ♦ ||శ్రీ||
5. సాకేతపురీధామ ♦ సాధుజనావనా రామ ♦
నీకేలా యీపరాకు ♦ నీరేజానయన రామ ||శ్రీ||

6. లక్ష్మీశారదాది వినుత ♦ రక్షింపుమ[illegible]
వీక్షించుచుంటిమ, కా ♦ టాక్షింపుమె[illegible]మ ||క్షీ||

12. అంబపై మంగళహారతి.

బేహాగ్ రాగము—"తగునా? జాలిదూతేదిరీ..అనువరుస.
17 వ పాటవలె.

1. అంబ నీకిదె హారతి.
జగదాంబ,నీకిదె,హా ♦ రతి గైకొనుమమ్మా ♦ అంబా
మందయాన ఇదె ♦ మగువలందరు గూడి ♦
మంగళంబుల నీకు ♦ పొంగుచు నిచ్చెదరు ♦ అంబా
నీకిదె హారతి॥

2. కనకపళ్లెరములతో ♦
కనకాంగీ నీ కిచ్చెదరు ♦ కర్పూరహారతులు ♦
కాంతలగాచునో ♦ కంబుకంఠీ నీవు ♦
కరుణించి బ్రోవుమా ♦ కాత్యాయనీ మమ్ము |అంబ|

3. సుమజాల, యీవర్ణా ♦
సుమముల గైకొని ♦ శుభముల నొసగుమ ♦
సమయమిదె యీ ♦ సుదతుల దీవించు ♦
సంతోషమున, నో ♦ జననీ జగదాంబా |అంబ|

4. పసుపు ♦ కుంకుమలచే ♦
నీపదపద్మాజ జేతుము ♦ పాలింపుమా తల్లి ♦
పశుపతి సతి నీ ♦ భక్తులైనా లక్ష్మీ ♦
శారదలిచ్చు ♦ హారతి నిదె గొనుమా |అంబా|

13. న లు గు పా ట.

"ఏమిటి కింక రావు-ఎందుల దాగినావు"-అను పాటవరుస.

1. నలుగిడ వేగరమ్మ ♦ నందయశోద బాల ♦
అలుకను మాని నీవు ♦ పలుకక వేగరమ్మా |నలుగిడ|
2. సంపెంగ నూనెతోడ ♦ సఖియలందారూ గూడి ♦
సొంపుగ సిరసంటెదరు ♦ సరసీరుహాక్షా వేగ |నలుగిడ|
3. పచ్చికస్తూరి యిదె ♦ పాపసంహారా నీకు ♦
హెచ్చుగ దెచ్చిరిదె ♦ నిచ్చతో నలుగిడు వేగ |నలుగిడ|
4. మగువలందరు గూడి ♦ మంగళ మిచ్చేదారూ ♦
తగున జాలాము శేయ ♦ మగువతో గూడీగమ్మా |నలుగిడ|
5. రక్షింపరారా నీవు ♦ రాక్షససంహార వేగ ♦
లక్ష్మిశారదానూత ♦ లక్ష్మీమనోహార వేగ |నలుగిడ|

14. లా లి పా ట.

“లాలి భూపాలబాలా”.అను పాటవరస.

1. లాలి, శ్రీరామచంద్రా ♦ సుచరిత్ర ♦ లాలి,
కౌసల్యపుత్రా ♦
లాలి, జగదేకమిత్ర ♦ మునిస్తోత్రి ♦ లాలి,
రమణీయ గాత్రా ♦ |లాలి|

2. కాంతా,మ తల్లులంతా ♦ నీ చెంత నిలచి యూచెదరు
సుంతా ♦
పోరు చాలించి కొంత ♦ సేపు, పవళించుమా వచ్చు
శాంతా ♦ |లాలి|

3. నీ తండ్రి దశరధుండు ♦ నినుజూడ వచ్చును నేడాతడు♦
కులగురువు వశిష్ఠుడు♦ధనుర్బాణములను దెచ్చునతడు|లా|

4. కౌసల్య గర్భమందు♦ఉదయించె, సూర్యవంశంబునందు
బంగారు డోలికందు♦చక్కగా పవళించి నిదుర జెందు|లా|

5. గురువు వశిష్టమౌని ♦ నీకొరకు తన తపము లెల్లమాని♦
బాలుడని కేలుబూని ♦ బోధించు సత్ చరిత్రములు
మౌని |లాలి|

6. దశరధుని యాగపంట♦సౌమిత్రితో గూడి యాడుయింట
షరసాన్నములను వంట♦జేసెదను కౌసల్యనోముపంట|లా|

15. శ్రీ రా మ స్త వ ము.

"రాధారమణ-మదనమోహన-బృందావనా-చిన్నికృష్ణ" అనుపాటవరస.

1. రామచంద్ర ♦ రఘుకులేంద్ర ♦ రవికులాబ్ధిచంద్ర రామ ♦
సకలజనుల బ్రోచురామ ♦ సకలభువనరక్ష రామ|రామ|
2. శబరికి వైకుంఠమిచ్చి ♦ చేర్చి బ్రోచిన రామ ♦
సుగ్రీవుతో చెల్మిజేసి ♦ సుదతిని వెతకినా రామ|రామ|
3. పరమపురుష పాపరహిత ♦ పరమపావనా రామ ♦
పక్షిరాజునకును మోక్ష ♦ మిచ్చినట్టి శ్రీరామ |రామ|
4. వానరసైన్యంబుతోడ ♦ వారధిగట్టిన రామ ♦
దానవేంద్రు ధరణిగూల్చి ♦ ధరణిజ జేకొన్న, రామ |రా|
5. సీతమహాలక్ష్మిగూడి ♦ సింహాసన మెక్కి శ్రీ ♦
లక్ష్మి ♦ శారదాలను నీదు ♦ లక్ష్యమందుంచు రామ |రా|

16. ఒ ప్ప గిం త ల. పా ట.

ఎదుకుల కాంభోజిరాగము-ఆదితాళము.

"ఇక నేమందు నే చెలియ"-అను పాటవరస.

స్వరము.

పా ద స ద ద ప - ప మ మ గ - రి స రి గ సా -
మ బ అ అ ల అ - న అ ప్ప అ - గిం చి ఇ తీ -

సా స రి మా - మ గ గ పా ప - పా దా నా ని -
ఈ బ అ లా - సు ఉ శీ ఈ ల - సు గూ ణా ల -
ద దా ప -
వ ఆ ల -

పా - స ద దా ప - మా గ - గీ గ సా -
మా - బ అ లా అ - నె టు - జూ చె దో -
పా దా స - రీ గా స - రీ మ గ గా రి -
లా వా ణ్యా - రా శీ ది - మా పు ఉ ణ్యా అ -
స స రి స స స -
ఫ ల మి ఇ ది ఇ -
రీ మ గ గ రి - సా రి స - స సా రి స -
కా రు ఉ ణ్య అ - మా య అ - స దా య అ -
స నినిధ ప - పా స ద దా ప -
ప్రా ఉ ద అ యు - మా బ అ లా అ -

పాట.

పల్లవి:—

1. మా బాల నప్పగించితి -

ఈ బాల ♦ సుశీల ♦ సుగుణాలవాల ♦ మా బాల ♦
నెటు జూచెదో ♦

చరణము:—

2. లావణ్యారాశీ ఇది ♦ మా పుణ్యఫలమిది ♦
కారుణ్యామయ ♦ సదయ హృదయ ♦
|మాబాల నప్పగించితి

3. విద్యావిశారద ♦ వినయగుణోపేత ♦
బుధజన విధేయ ♦ సద్గుణ సముదాయ ♦
|మాబాల నెటుజూచెదో|

4. మంజుల భాషిణి ♦ మానిత కల్యాణి ♦
గురుసేవాధురీణ ♦ సదాచార పారీణ ♦
|మాబాల నప్పగించితి|

5. సత్యమున కిలను ♦ చంద్రమతే సుమ్మ ♦
పతిభక్తి తత్పరత, కా ♦ సీతమ్మయే సుమ్మ
|మాబాల నెటుజూచెదో|

6. విమలమనోకలిత ♦ శుభకలిత ఇది యబల ♦
సరస సద్వివేక ♦ సంపన్నుడవో నీవు
|మాబాల నెటుజూచెదో|

7. క్షమకాధరిత్రి ఇది ♦ శుభగాత్రి సావిత్రి ♦
ఈ కనకాంగి నీదు ♦ అర్ధాంగియే సుమ్మా
|మాబాల నెటుజూచెదో|

౬. సావిత్రీ కృపవలన ♦ సౌభాగ్యవతి యగుచు ♦
నిత్యకల్యాణియై♦ నిరతంబు వర్థిల్లు |నీబాల నప్పగించితి|
౦. లక్ష్మీశారద హైమ ♦ వతులా యాశీస్సాల ♦
సతతంబు శ్రీయుతయు ♦ సత్యాలంకృతయూ,నా
|బాలనప్పగించితి|

17. ఒ ప్ప గి ం త ల పా ట కు జ వా బు పా ట.

బేహాగ్-రాగము.

తగుజా జాలిమూలగ-నా తండ్రి కన్యాదాన మిచ్చి తరింప.

స్వరము.

దా పా ప మ గ రి - గా రి సా - సా పా మ సా సా -
స నీ ద ప పా మ- ప ద పా మ - ప మ పా ప మ-
పా ప ప నీ సా స - రీ రి రి గ రి - స నీ సా సా -
రీ రీ గ రి స నీ సా సా - ద ప పా మ - పా పా మ -

పాట.

పల్లవి:—

1. ఏలా మీకనుమానము ♦
ఈబాల్యా సుశీలా ననురాగాన జేకొందు ♦ మేలా
మీకనుమానము ♦

అను: పల్లవి:—

ఇంత ఎంతయేల ♦ ఈ కాంత, శమంతక, మతిప్రేమ
జేకొందు ♦
మోదంబునిదెగందు |మేలా మీకనుమానము|

చరణము:—

౨. విదుషీ శిరోమణియై ♦
ఈమె విద్యావిభూతి, మానిలయాన నెలకొల్పు ♦
కుసుమకోమలియైన♦ఈ యింతి మేల్బంతి♦కులముద్ధరించి
మా గృహదీపమై వెలుగు |ఏలామీ|

౩. చంద్రమతినీ బోలు ♦
ఈ చంద్రముఖి, మాదు చెంత జేరి యుండి ♦
అత్తింటిని ఖ్యాతి మొందజేయు ♦ గుణమణి యీనీలవేణి♦
మా వంశమణి యగును |ఏలామీ|

౪. కారుణ్య ఖనియని ♦
అతికారుణ్యముతో ♦ కనకాంగిని చేకొందు ♦
మల్లారుగా నీయనురాగ వల్లరి♦ మాకోర్కె క్రోవిరుల♦
పల్లవించుచు నుండి |ఏల మీకనమానము|

౫. మృదుమంజు భాషలతో ♦
ఈ మధురవాణి పల్కు ♦ మధురసములు జిల్కు ♦
వీనులవిందు♦ సందేహ మేదుకు♦ మీపట్టి మానట్టింట♦
గృహలక్ష్మి యైకముందు |ఏలామీ|

6. మాఁదు గృహమూనఁదున ♦
ఈమె శుశ్రూషలచే ♦ విశ్రాంతి నొందగ గలము ♦
ఆశ్రితుల కీమె♦కల్పద్రుమమై యుండి♦ అన్నప్రదాతయై
యతిఘుల పూజించు |ఏలా మీాకనుమానము|

7. క్షమకా ధరిత్రి యైన ♦
ఈ కమలనేత్రీయిలను ♦ భూపుత్రియై వరలు ♦
దురితలతికలవిత్రమై ♦ ఈ నెలత సౌభాగ్య సంపదల,కా
సర్వేశ్వరీబోలు . |ఏలామీా|

8. ఇంతి, సుగుణాలా దొంతీ ♦
ఈ యింతీ, మా కరమూల ♦ విరిమల్లె పూబంతి ♦
హైమావతీ సతులా ♦ లక్ష్మీ శారదలూ బోలివ ♦
నీ యింటీ మా యింటా ♦ ఇందిరై విలసిల్లు |ఏలామీా|

18. శ్రీ కృ ష్ణుఁ డు - మ న్న పా ట.

కాంభోజరాగము—ఆదితాళము.

"మణిత్తింగా వేఁడా-రొమెన్ ఁ న్-కణ్ణామణియే"- అను అరవపాట వరస

స్వరము.

ప దద సని - నిదా పా ప ద ప మా గా -
మ అన్న ఉ ఉ _ తి నె ద వే ఏ ఏ ల నా -

ప ద స ని ప ద సా - రి స ని ద ప మ -

చి న్ని ఇ ఇ త న యా - ఇ ఇ ఇ ఇ ఇ ఇ -

ప ద స రి - గ మ గ రి - స గ రి స ని ద పా ద-

మ న్ను తి ఇ - నె ద వె ల - మ అ వె ను గొ ఒ పా ల-

ద గ రి స ని ద - పా ద -

ప న్న గ శ య న - పం చ -

గ ప ప ద సా - ప ద స రి - గ మ గ రి -

ద ర బె ట్టి దా - ప స్ని ట జ - ల క్ష మా డి -

స గ రి స - ని ద పా ద -

పా లు త్రా గి - న అ తం డ్రి -

ద గ రి స ని ద పా ద - గ ప ప ద స ద స ని -

ప వ ళిం చు న అ త న యా-పా ట పా డె ద అ అ అ -

ద ద ద ద -ద ద ద ద-ప ద ద స-ని ద ప ప -

ప చ్చ క ర్పూ-ర మే సి న-ప అ య స-మి డె ద ను-

ప ద ద ప - ప మ మ గ - గ ప ప ద ద సా -

బ లు డ అ - ని ఇ కిం త - పం తె మొ ల ర ఆ -

పాట.

పల్లవి:—

మన్నూ ♦ తినేదవేల, నా,చిన్నీ ♦ తనయా ♦ ఈ

|మన్నూతినెద|

1. అనుపల్లవి:—

మన్ను తినెదావేల ♦ నా, వేణుగోపాల ♦
పన్నగశయన ♦ పంచదార బెట్టెదా ♦
పన్నీట జలకమాడి ♦ పాలుత్రాగి నాతండ్రి ♦
పవ్వళించు, నాతనయ ♦ పాటపాడెదా |మన్నూ|

2. పచ్చకర్పూర మేసిన ♦ పాయసమిడెదను ♦
బాలుడా, నీకింత ♦ పంత మేలరా ♦
చక్రిపాంగలీ నీవు ♦ చెన్నమీరభుజియించి ♦
చిన్నిజాబిల్లిజూచి ♦ ఆడగదరా |మన్నూ|

౩. లడ్డూజిలేబీ నీకు ♦ రమ్యముగ బెట్టెదను ♦
రాజీవనేత్రా ♦ రాతనయా ♦
నందతనయా నీకు ♦ నవనీత మిడెదను ♦
పడతులతో పంత ♦ మేల తనయా |మన్నూ|

4. మన్ను తింటివని నన్ను ♦ మరిమరి పల్కేవమ్మ ♦
అమ్మ, నా నోటిలో ♦ మన్ను లేదమ్మా ♦
నమ్మకుంటె నానోరు ♦ మన్ననతో జూడవమ్మ ♦
కొట్టబోకమ్మ, మాయమ్మ గోపమా| మన్నూ|

౫. మన్ను తింటివని నే ♦ మద్దిరోలు గట్టగాను ♦
ముద్దుబాల మద్దులను ♦ ముదముతో గూల్చి ♦
ముజ్జగముల్ నీనోట ♦ మురిపెముతో నాకుజూపి ♦
ముక్తి మార్గమిచ్చినావు ♦ భక్తవత్సలా |మన్నూ|

19. గౌ రీ - మం గ ళ హా ర తి.

“సావిత్రి వగమున సాదయించిన “భావనవతి”-అను వ [illegible] ను స.

పాట.

1. కర్పూరహారతి, ఇదె, గైకొనుమా ♦ గౌరీ, నామనవి వినుమా ♦
అంబుజాక్షి నా హారతి గైకొని ♦ ఆదరించవో అలివేణీ |కర్పూర|

2. నీలవేణి నా నిలయము నుండుమ ♦ నీ కిదె హారతి గైకొనుమా ♦
నీరజాక్షి నా హారతి గైకొని ♦ నను గృపజూడుమ కల్యాణి |కర్పూర|

3. సారసపాణీ సకలకల్యాణీ ♦ సరగున నన్ గృపజూడు దయన్
సాధుజనావని సర్వేశుని సతి ♦ సంతతంబు నన్నేలు దయన్ |కర్పూర|

4. చెలియా నాయీహారతి గైకొని♦ చెలియను బ్రోవుము శార్వాణీ ♦
శాంతచిత్త సర్వాంతర్యామీ ♦ చెంతనుండుమా ఓచెలియా |కర్పూర|

5. సదయ హృదయ నా హారతి గైకొని ♦ సంతోషంబున
 గావుము నన్ ♦
 సర్వులను బ్రోచే సర్వేశ్వరా ♦ శ్రీలక్ష్మి, శారదలు,
 నీ చెలియల్ |కర్పూర|

20. ఈ శ్వ ర స్తో త్ర ం.

"శరశరంకరా నను బ్రోవరా నీ సేవ జేతును దేవా"-అను పాటవరస.

స్వరం.

పల్లవి:—

రి మ రి మ, పా, స ని ద ని ధ, ప పా–ప ద, మ ప ద ప–
మ గ రి, స రి ప పా – మ రి –

అనుపల్లవి:—

ధ ని స రి, స ని ధ ని, ధ ప ప ద నీ –
ని స దా, ప పా మ – మ ప, మ ప దా –
రి రి, రి మ, రి ప, ప ప స ని, ధ ని ధ ప –
సా ప ధ, మ ప స ప, మ గ రి స రి ప పా –

పాట.

పల్లవి:—

1. ఈశ్వరా నేజేసినా నేరమే ♦ మేమెు దెల్పు మహేశా ♦

అనుపల్లవి:—

నిరతంబు నీదుసేవా ♦ మరువాక జేసు నాహా ♦
దురితంబులెల్లను ♦ దుంచగలవని ♦ నమ్మియుంటి
మహేశా |ఈశ్వరా|

చరణము.

2. పలుమారు నిను వేడినను ♦ పలుకావదేమొ కానీ ♦
ఈ జాలమేలన జేసెదో ♦ నీపాల బడితి మహేశా
|ఈశ్వరా|

3. ఆశాతో నేను నీకూ ♦ దాసీతి నైయుంటే ♦
కాపాడ సమయముగాద్రుసుదాన్ని కాంతాఫలదాయా
|పరమేశ్వరా|

4. సర్వేశ నీదునామం ♦ సంతోషమున నేనూ ♦
జపియించుచుంటిని ♦ హేసనాత్మక బూత్ర నీకృపవేగ
|ఈశ్వరా|

5. సర్వజ్ఞుడౌగద, నీవు ♦ కించిజ్ఞురాల నేనూ ♦
నాశ్రేయ మారసి ♦ బ్రోవ్రను దాన్ని ♦ శ్రీలనొసగు
మహేశా |పరమేశ్వరా|

6. కాంతాల నెల్లగాచే ♦ కాత్యాయనీపతి వనచూ ♦
కాంతాలు, లక్ష్మిశారదలు ని ♦ న్నెంతో వేడుదురీశా,
|పరమేశ్వరా|

౨౪. రాజేశ్వరీ స్తవము.

హిందుస్తానీ-కాంగ్రా-ఆదితాళ.

"జయజయా-శ్రీ-జననీ-జగదమ్బ-యదికే-సంతోషకరితే" అను వరుస.

స్వరము.

సా స రి ప ప -మా గ గ-రి రి స సా రి సా-ని ద ని-

రా జ రా జ రా జే శ్వ రీ- మ నో ఇ ఇ ఈ-ఇ ఇ ఈ-

రి ప ప మ మ గ రి రి స. స రి రి స ప మ గ -

రి జి త అ చ లం-ప హో రి, ణే ఇ ఇ ఇ ఇ ఇ ఇ -

గా రి స ని సా -

పా ర్వ తీ ఇ ఈ -

ప ప గ - గ రి ప ద స స - గ మ మ, మ ప మ,

స ర స - ప ర రి క్ష క స - భ వ వి, ద రి ణి.

ప దా ప -

ఇ ఈ ఇ -

గ గ గ - గ మ గ మ నా మ - గా గ రి స, రి -

భు వ న - మో హి నీ ఇ ఈ ఇ - మో హి ని ఇ ఈ-

గ రి స, రి స ని ద ని -

నీ త్యం

స స, రి మ గ గ రి - నా స, రి ప మ మా గ రీ -

ని న్నె, న - మ్మి యుం టి. రా జ, రా జ రా జే శ్వ రీ -

పాట,

1. రాజారాజేశ్వరీ♦ రమణీ♦ రజతాచల విహారిణీ♦పార్వతీ♦
పరమపావనీ♦ భవవిదారిణీ♦ భువనపోషిణీ ♦ మోహినీ♦
నిత్యం...నినెనమ్మి యుంటి |రాజారాజేశ్వరీ|
2. నీపదములే నమ్మితీ♦జననీ♦సాక్షాన్ మోక్షసం♦ దాయనీ♦
అన్నపూర్ణే ♦ సదాపూర్ణే ♦ చంద్రవదనే ♦ శాంకరీ ♦
అఖిలాం ♦ డ బ్రహ్మాండేశ్వరి |రాజా|
3. జితచంద్రవదనే♦లలితే♦మోక్షద్వారకవాటా ♦ పాలనీ♦
విమలచరితే ♦ విశ్వమయనీ ♦ విబుధపోషిణీ ♦ శూలినీ♦
పావనీ, విమలే ♦ కరుణించు |రాజా|
4. మణిమయాభూషణే ♦ బింబే ♦ కోటిసూర్యప్రకాశా ♦
మానినీ ♦
నీలవేణీ ♦ నిత్యహాసనీ ♦ [illegible]రూపిణీ ♦ వందితే ♦
నిత్యాన్న ప్రదాయకి |రాజా|
5. భువనైక భగవతీ ♦ అంబా ♦ సాధుసం[illegible] [illegible]ంబా♦
శాంభవీ ♦
మంగళాంబా♦ శుభకరంబా♦ సుందరాంబా♦ శుభకరీ♦
త్రైలోక్య ♦ సుందరి |రాజా|
6. అమ్మా శ్రీపార్వతీ♦తల్లీ♦భువనైక పోషిణీ సీతా శైలసుతా♦
కాశీవాసినీ♦ పాపనాశనీ♦ చెంత జేరినా♦ చెలియలగు నీ♦
లక్ష్మీ ♦ శారదల గావు |రాజా రాజేశ్వరీ|

---

22. శ్రీ రా మ చ ం ద్ర మ ం గ ళ హా ర తి.

"అంబ పాపై నీకూ-దయరాదుగదే" అను పాటవరుస.

1. మంగళాహారతీ, మగునలందరూ గూడి♦మంగళహారతి♦
మంధరదీరునకూ ♦ అందముగా నివ్వారే |మంగళ|
2. సుందరాకారునకూ ♦ సొంపుగనివ్వారే ♦
అంగనలంతాగూడి ♦ హారతు లివ్వారమ్మా |మంగళ|
3. సీతాసమేతునకూ ♦ శ్రీరామచంద్రునకూ ♦
రావణా సంహారునకూ♦ దయముతో నివ్వారే |మంగళ|
4. అహల్యాశాపము బాపిన ♦ ఆనందరూపునకు ♦
అతివలందరూ గూడి ♦ హారతు లివ్వారమ్మా |మంగళ|
5. తాటకిన్ వధియించిన ♦ దానవాంతకునకు ♦
పెళరధాంశెనయూనకు ♦ ఫపళాక్షులారా |మంగళ|
6. కాంతలారాగాచే ♦ కమలపత్రేక్షునకు ♦
కౌసల్య తనయూనకు ♦ కమలాక్షులారా |మంగళ|

23. శ్రీ కృ ష్ణ - మ ం గ ళ హా ర తి.

"మంగళం చిత్రాసురాణీరా"-అను పాటవరస.

1. మంగళము శ్రీకృష్ణునా కిపుడూ ♦ అంగనాలంతా ♦
మంగళంబని పాడగదరమ్మా ♦ శ్రీకృష్ణునకు |మంగళం|

2. నీలమేఘశ్యాము నాకిపుడూ ♦ నీరాంజనంబు ♦
నీరజాక్షులంతా గూడుకొని♦నిండుగా నివ్వరే |మంగళం|

3. కుంతి సుతులను కృపనుజూచి నా ♦ కరుణాకరునకు ♦
కుందరదనలు పాడగదరమ్మా♦ కృష్ణునకిపుడూ |మంగళం|

4. గోపబాలకు లెల్ల మొరలీడా ♦ గోవిందుడా ♦
గోవర్ధనాగిరి యెత్తె వినరమ్మా♦అంగనాలంతా |మంగ|

5. కాళీమర్దన జేసినట్టి ♦ కంజాక్షునాకూ ♦
కాంతలందరు పాడగదరమ్మా♦ అంగనాలంతా |మంగ|

24. పాండురంగ కీర్తన.

"శివశంకరా ననుబ్రోవరా నీసేవజేతును దేవా"-అను పాటవరస.

ఈశ్వరస్తోత్రము, వరుస-స్వరము చూడుడు.

పల్లవి:—

పాలించరా ఓ పాండురంగా ♦ పండరీపుర వాసా ♦

అనుపల్లవి:—

1. పండారిపురమునందూ ♦ ఇటూకరాతిపయినీ ♦
భక్తులకొరకూ ♦ అవతరించిన ♦ పాండురంగవు గావా
|పాలించ|

2. అంబరీషు పూజలాని ♦ ఆ ముని భంగపరుప ♦
ఆ రాజు గాచిన ♦ రీతిగా ఈ,రామగాపుము రంగా
|పాలించ|

3. మీరాభాయిని గాచీ ♦ జానాభాయిని బ్రోచి ♦
చక్కూభాయి ♦ చానగాచిన ♦ చక్రపాణివి గావా
|పాలించ|

4. శ్రీరంగనాథనీవు ♦ శ్రీకాంత గూడి వేగా ♦
ఈకాంత బ్రోవగ♦ పంతమేలా♦ దంతివరదా♦ రంగా
|పాలించరా|

25. కీర్తన.

"శౌరిభజింతును గోవిందుని మది సారమణున్" అను పాటవరుస.

పల్లవి:—

చేరీ, స్మరింతున్ ♦ శ్రీకృష్ణుణ ♦ మది ♦
నావిష్ణున్ ♦ వైకుంఠున్ ♦ చేరీ ♦

అనుపల్లవి:—

1. క్షితితలనాథుని ♦ క్షీరాబ్ధిశయనుని ♦
శృంగారా రత్నాకరుణ ♦

నావిష్ణుఁ ♦ వైకుంఠున్ ♦
పరమానందముతో నే గొల్చెదన్ |చేరి|

2. జాతవేదుని ♦ పూతసంహారుని ♦
గీతబోధ శుక్లోకున్ ♦
సుచరిత్రున్ ♦ సుగుణమణిన్ ♦
పరమానందముతో నేగొల్చెదఁ |చేరి|

3. యాదవ వంశజుని ♦ మాధవునిన్ మది ♦
మన్ననతో భజియించెదఁ ♦
పరమాత్మున్ ♦ పరంధాముఁ ♦
పరమానందముతో నేగొల్చెదఁ |చేరి|

26. పార్వతి మేలుకొలుపు పాట.

భూపాళరాగము.

"శేషాహాయనినిన్ను-వాసిగభక్తులు-వర్ణింపుచున్నారు"-అను పాటవరస.

1. మేలుకో శైలజ♦ మేలుకో సావిత్రి♦ మేలుకో పార్వతి♦ మేలుకో
మేలుకో తారక ♦ నామ, సారసభృంగి ♦ పరిణతుల
నందంగ |మేలుకో|

2. ఫణిభూషు నాశ్లేష ♦ సుఖమున మైమరచి ♦
నిదురించు సావిత్రి ♦ మేలుకో ♦
బాలభానుడు లేచి ♦ నగుచుండె యిటుజూచి ♦
లేవమ్మ మా జనని |మేలుకో|

3. అరవిందపుటత్తరల ♦ మందార చందన♦మల్లెలు,వికసించె♦
మేలుకో ♦
సుమసౌరభము గొనుచు ♦ చరలాడు చుండెను ♦
అనిలనిలింపుడు |మేలుకో|

4. చంగట శయనించు ♦ మాయయ్య నీశ్వరు ♦
నల్లనలేపుచు ♦ మేలుకో ♦
అంగనలందరు, భక్తి ♦ గొలువగవచ్చి♦వేచియున్నారిదే
|మేలుకో|

5. మేల్కాంచి యొసగుమా ♦ సౌభాగ్య సంపదలు ♦
సావిత్రికిడినట్లు ♦ మేలుకో ♦
దాక్షాయణీ, చెలులు ♦ లక్ష్మి,శారదలు నీ ♦
సేవింప వచ్చిరి |మేలుకో|

27. శ్రీ కృ ష్ణ స్త వ ం.

"శరణంభవకరుణామయి-కురుదీన దయాళు" అను తరంగము వరుస.

స్వరము.

పా పా పా-ధ ని సా ని ద-ని ద-ప ప ద ప మా-
శ్రీ కృ ష్ణా-ని నె న ౦ ౦-మ్మి తి-శ ర ణ అ ఆ -
మ గ రి గ మా -
గ త ప అ లా -

రి రి రీ రి గ-మ ప ద ప మా గ రి-రి గ మా గ రి-
శ ర ణం టి ని-క రు ణిం ౦ పు ము -క రు ణా ల ఆ-
గ రి సా -
వ అ లా -

పాట.

1. శ్రీకృష్ణా నినెనమ్మితి ♦ శరణాగతపాలా ♦
శరణంటిని ♦ కరుణింపుము ♦ కరుణాలావాలా ||శ్రీకృష్ణా||

2. వేణూగానాలోలా ♦ బాలాగోపాలా ♦
పరిపాలన ♦ జేయుమా ♦ పాంచాలీపాలా ||శ్రీకృష్ణా|

3. కరిరాజును గాచీ యా ♦ మకరీ దున్ఱించీనా ♦
కరుణామయ ♦ కరుణించుము ♦ కామితము లిచ్చి
|శ్రీకృష్ణా|

4. పదునాల్గూ భువనంబుల్ ♦ బొజ్జా నిల్పినా ♦
పరమాత్మా ♦ పాలింపుము ♦ పంకాజానాభా |శ్రీకృష్ణా|

5. దారిద్ర్యకూచేలుని ♦ దరిజేర్చినట్టీ ♦
పాండావేయుల గాచిన ♦ ప్రవిమల జెట్టీ |శ్రీకృష్ణా|

6. రక్షింపుము రమణముతో ♦ రాజీవనేత్రా ♦
నను రక్షింప ♦ నీవేగద ♦ రమణీయగాత్రా |శ్రీకృష్ణా|

7. భక్తాల బ్రోచే, ఓ పరమ పవిత్రా ♦
లక్ష్మి ♦ శారద ♦ లన్గావుము ♦ లక్ష్మీకళత్రా |శ్రీకృష్ణా|

28. శ్రీ రా మ మం గ ళ హా ర తి.

ఎదుకులకాంభోజిరాగము, ఆదితాళము.

"షరనేమందునె చెలియా" అను పాటవరుస.

పల్లవి:—

పాట.

1. మంగాళ హారతిదే ♦ ఓ శ్రీరామచంద్రా ♦
యో సీతాపతేరామ ♦ మంగాళాహారాతిదే.

అనుపల్లవి:—

అతివలందరు నీకు ♦ హారతులు దెచ్చిరి ♦
అందుకొని వేగమే ♦ ఆదరింపుమో రామ |మంగళ|

2. కైకవరములాచే ♦ కానలకేగిన రామ ♦
కాంతతో గూడి ♦ కార డవి దిరిగిన రామ |మంగళ|

3. సీతాను బాసి ♦ యావాలి వెగనేసి ♦
లంకాలో జొచ్చి ♦ యారావణుని ద్రుంచిన రామ
|మంగళ|

4. సంతోషమున సతితో ♦ సాకేతపురి కేగి ♦
లక్ష్మీశారదలూ, నీ ♦ కిచ్చూ, హారతి గొనుమా
|మంగళ|

29. శ్రీ కృష్ణ సంకీర్తనము.

"ఏకీ గతి నాకు" అను పాట వరుస.

1. నీవేగతీ ♦ నాకూ ♦ కృష్ణా ♦ కృష్ణా, కృష్ణా, శ్రీకృష్ణా ♦
దీనపోషణ ♦ దిక్కని వేడితీ ♦ కృష్ణా |నీవేగతి

2. అన్నామాధవా ♦ పన్నగశయనా ♦
నిన్నే నమ్మితి ♦ నన్ ♦ గృపజూడవా ♦ కృష్ణా |నీవేగతి|

3. వరముల నిమ్మా ♦ ఓ దయా నాందా ♦
పరమదయానిధే ♦ పలుకవ దేలా ♦ కృష్ణా |నీవేగతి|

30. హ రి నా మ సం కీ ర్త న.

"హాయిగా సుశాౢది-పాసీతా రామనామం" అను పాటవరస.

స్వరము.

రి రి మ గ గ రి-రి గ గ స సా-ద స సా స రి-
హ రి న అ మ అ-స్మ ర ణ అ మే-శ ర ణా మ ని-
రి గ సా రి -
న అ మ్మం డి -

రి మ మా మ-మ మ పా ద -ప ద పా మ గ రి,
హ రి నా మ-స్మ ర ణా మె-హ రి యిం చు న ఘు,
సా రి -
మూా ల -

పాట.

1. హరినామస్మరణామె ♦ శరణామని నమ్మండి ♦
హరినామస్మరణామె♦ హరియించు నఘమూాల |హరి|
2. బలువైన రోగముల్ ♦ బాపు నీనామము ♦
దండధరుని బంట్ల ♦ దరుమూా నీనామూాము |హరి|
3. కామక్రోధాదూాల ♦ ఖండించు నాయుధము ♦
విషయూా సుఖములనెల్ల ♦ విడనాడుట కిదె |హరి|
4. దుష్టచింతలనెల్ల ♦ దునుమాడు నీనామం ♦
దూార్వార దుఃఖముల ♦ ద్రుంచూా నీనామము |హరి|

౫. బలువైన వైరాగ్య ♦ భక్తిజ్ఞానము లిచ్చి ♦
ముక్తిమార్గము జూప ♦ మూలాధారా మిదె |హరి|

6. లక్ష్మీమ ♦ శారద పల్కు ♦ లాలించి, హరిగొల్చి ♦
మోక్షప్రదాయమా ♦ మార్గామారయరయ్య |హరి|

31. వి ష్ణు స్తో త్ర ము.

కేదారగౌళ—రాగము—ఆదితాళము.

"మంగాళాలయా"-అను తిరంగము పరుస.

స్వరము.

సా రి - ప మ గ రి గ గ రి సా - ధ ని స రీ -
శే షా - శ అ అ య అ న అ ఆ - శ ఎ ణ నీ -
రి స ని ద ని ద పా -
వె ఎ ఎ ఎ డి ఇ తీ -
రీ స రి రి స ని ద-ని ద పా-రి మ ప ని ద ద ప మ గ-
భా స ర క అఅ అ_పొ ఒ లా_ప అ లి ం చ ర అ అ అ-
రి గ గ రి సా -
ర అ వ అ ఆ -

పాట.

1. శేష,శ,యాన ♦ శరణనీ, వేడితీ ♦
పాపసం,హా,రక ♦ పాలింప,రా, వేల |శేష|

2. మకరకుండల, ధరా ♦ మణిమయ,కే,యూ,ర ♦
మంధార,ధీ,ర ♦ మహితగు,ణా,కర |శేష|

3. భక్త,ప,రి,పాల ♦ పండిత,జన, పాల ♦
క్షీరవారధి,లో,ల ♦ శ్రితజన, పరిపాల |శేష|

4. రమణీకళ,త్ర ♦ రాజీవనే,త్రా ♦
రాజేశ్వరీ, స్తోత్ర ♦ రమణీయగా,త్రా |శేష|

5. ముఖజిత,సో,మా ♦ మునినుత,స్తోమా ♦
మురహరి,నా,మా ♦ మురళీగాన,కా,మా |శేష|

6. శంఖుచక్రా,ధరా ♦ సాగరగం,భీరా ♦
అచ్యుత,జ,నార్దనా ♦ అరవిందలోచనా |శేష|

7. పక్షివాహ,న, యీ ♦ లక్ష్మి,శ్ర, శారదలు, నిన్
భక్తిగొల్చెదరయ్యా ♦ రక్షింపరా,వయ్యా |శేష|

32. శ్రీ రా మ స్త వ ము.

"కలయాయశోదే"-అను తరంగము వరుస.

స్వరము.

పా పా పా - ప మ గా - పా పా పా - పా మా గ -
పా పా పా - పా పా ద - ని దా ప - మా గా-గా గ -

పాట.

1. కౌసల్య తనయే ♦ శ్రీరామం, పాహి ♦
కారుణ్యశీలా ♦ కనకచేలా, పాహి ♦
2. ఇందీవరశ్యామ ♦ శ్రీరామం, పాహి ♦
కరుణాలవాల ♦ శ్రీరఘురామం, పాహి ♦
3. సురుచిరాలావణ్య ♦ సురనుతామాం, పాహి ♦
సూరిజనావన ♦ సురవరేణ్యా, పాహి
4. సకలలోకాదార ♦ సద్గుణామాం, పాహి ♦
సంపాదాలిచ్చె ♦ సార్వభౌమా, పాహి ♦
5. భూరిగుణాసాంద్ర ♦ శ్రీరామం, పాహి ♦
బుద్ధిసాగరరామ ♦ భువనపోషక, పాహి ♦
6. పరమపురుష రామ ♦ పరమాత్మమాం, పాహి ♦
లక్ష్మీ ♦ శారదనుత ♦ లక్ష్మీనాధా ♦ పాహి॥

33. సీ త పా ట. (రావణునితో)

"తగునా సురవాదా-తగువరివగునీకు". అను పాటవరస

పాట.

పల్లవి:—

తగునా దనుజేంద్రా॥ నీసోదరినగు నను॥ నిటుచేయా॥
|తగునా|

చరణము:—

1. దురాన్మార్గపు పనులిటునీవు॥చేయతగునె॥నేపరమసాధ్విని॥
రామచంద్రు డవతారమూర్తి॥
నాపలుకుల నెల్లను వినుమా |తగునాదనుజేంద్రా|

2. నీలంకలో జన్మించితికాదా॥అన్నవగుట నీ వెరుగుదుకాదా
ఘోరపాపముల్ పొందెదవేలా ॥
నాపతి నినుద్రుంచును సుమ్మా |తగునాదనుజేంద్రా|

34. అం బ - మం గ ళ హా ర తి.

కల్యాణి-రాగము, ఆదితాళము.

"ఈశ్వర సంకల్పమెవ్వారెరుంగుదురు-" అను పాటవరస.

స్వరము.

ద సా స సా - స నీ ని ద దా - ప ద నీ స ని ద ప -
మా గా గ-గా పా ప-గ ప దా రి సా-స రి స ని-ద ప దా-

దా స రి-గా పా రి-స రి గా రి-స ని ద ప ద-ద రీ స సా-
ని ద పా ద సా - ద రి స ని ద ప దా - ద రీ స స -
స ని ద ప దా -
ద రీ స స-స ని ద ప దా-ప ద సా స-స స సా స-
స రి గా రి - రి స నీ ద - పా ద -

పాట.

1. హారతిగైకొను ♦ అంబుజాక్షీ నీకు♦ అతివలందిచ్చిరిగా♦
పూజలు శాయగా ♦ పూబోణులందరు ♦
పుష్పములాదెచ్చిరీ |హా|

2. సంతోషమున నీకు ♦ సఖియాలందరుగూడి ♦
చందనమల దెదరూ ♦
కాంతల గాచేటి ♦ కాంతావు నీవని ♦
కోరీ నేవేడీతినీ |హారతి|

3. జగమూలా నేలే ఓ ♦ జననీ జగదాంబా ♦
జయములగూర్చు తల్లీ ♦
నీ,చెలియాలూ లక్ష్మీ ♦ శారదలాతో గలసి ♦
చెంత జేరీ యుండుమా |హారతీ|

౩౫. మే లు కొ లు పు.

భూపాళి రాగము.

"కేశవాయని నిన్ను" - అను పాట వరుస.

1. పార్వతీ హృదయేశ ♦ భక్తులందరు వచ్చె ♦
పాలింప వేళాయె |మేలుకో|
మేలుకో పరమేశ♦ జగము లేలగవలె♦ జాహ్నవీపతినీవు
|మేలుకో|

2. జాహ్నవీయాశ్లేష ♦ సుఖమున మైమరచి ♦
నిద్రించు యీశ్వర ♦ మేలుకో ♦
లేచి వేగమె నీవు♦ లేపుమా జననిని♦ మరచినిద్రించేవు
|మేలుకో|

3. భక్తులందరు వచ్చి ♦ గంగాస్నానముజేసి ♦
వేచియున్నారయ్య ♦ మేలుకో ♦
మేల్కొ, నీదాసుల రక్షించవలె వేగ ♦ దీనజనావన♦
|మేలుకో|

4. ముత్యాలహారతులు ♦ ముగుదలందరు దెచ్చి ♦
ముదముతో నిచ్చెదరు ♦ మేలుకో
హారతులందుకు ♦ ఆదరింపగవలె ♦ ఆదిదేవా నిద్ర
|మేలుకో|

5. లక్ష్మీశారదలూనినీ ♦ అనుక్షణమూ వేడెదరు ♦
రక్షించవలెనీవు♦ మేలుకో ♦
రక్షణమే నీకు, దీక్షగాదా ♦ శ్రీ ♦ యుమామహేశ్వర
|మేలుకో|

36. లా లి పా ట. (శ్రీహరి)

1. లాలిముత్యాల పవిత్రా ♦
శుభగోత్ర, లాలిలావణ్యగాత్రా ♦
లాలి సద్వంశపాత్రా ♦
శుభకరా, శ్రీహరీ, యంశపుత్రా |లాలీ|

2. సీతండ్రి రాఘవుండు ♦
రమణీయు, శాంతభూషణయుతుండు
సర్వజన ప్రేమితుండు ♦
నినుజేయు, సకలసద్గుణవంతుగా |లాలీ|

3. వీర ♦ రాజ్య, లక్ష్మీపతుల్ ♦
మీతాత ♦ లత్యంత, ధీమంతులు ♦
పౌరాణికుల్ ♦ పండితుల్ ♦
వారి చరితలె నీకు సు ♦ జ్ఞాన వితతుల్ |లాలీ|

4. మహీశగుణ సంపన్నులూ
మహాలక్ష్మి ♦ మంగళాంబా సఖియలు ♦
మీా బామ్మ లతినిపుణలు ♦
అరచేత, నినుబెంచి లాలింతురు |లాలి|

5. సుగుణాభి రామమూర్తి ♦
మజ్జనకు ♦ డాశ్రితావన ♦ సుకీర్తి ♦
సత్వమార్గానువర్తి ♦
దయజూచు నిన్ను ♦ విమలాను రక్తి |లాలి|

6. లక్ష్మీకాంతామ తల్లి ♦
మాతల్లి ♦ భూదేవి ♦ పరమసాధ్వి ♦
నీవన్న సంతసిల్లి ♦
నిన్నాదరించుగా ♦ ప్రేమజల్లి |లాలి|

7. ఆయురారోగ్యములను
ఐశ్వర్య ♦ విభవోన్నతులను గలిగి ♦
వర్ధిల్లు ♦ కన్నతండ్రి ♦
శ్రీహరీ, మాదు వంశాబ్ధి చంద్రా |లాలి|

8. లక్ష్మి, శారదలు నీకు ♦
నిత్యంబు ♦ సాక్షాత్కరించి, నిన్నూ ♦
వర్ధిల్లజేసెదారూ ♦
నాతండ్రి ♦ పవళింపుమా ♦ శ్రీహరీ |లాలి|

37. రా మా య ణ ము.

యదుకుల కాంభోజిరాగము-ఆదితాళము.

"రామా దాసుడవౌ నీవు హనుమంతా"- అను అధ్యాత్మ రామాయణము కీర్తన వరుస.

పాట.

1. శ్రీరామ ♦ రామ ♦ ఓ,సుగుణాభిరామా ♦
శ్రితజన ♦ ఘనస్తోమా ♦
పాలింపరావయ్యా♦ పరమదయా♦ మయా ♦
ప్రణతులోనర్చెద ♦పరివిమలాకారా ।శ్రీరామా।

2. భూమి దుర్జనులను ♦ భరియింపగా లేక ♦
కోరీ, నిను బ్రార్థింప ♦ చేరీ,యభయా మిచ్చి
శ్రీ దశరథునింటా ♦ శ్రీరాముడై పుట్టి ♦
గాధీసుతుని యాగము ♦ గాచిన శ్రీరామా ♦
రవికుల, లోలామా ♦
శివవిల్లూవిరచీ, యా ♦ సీతానూ గొనితెచ్చి ♦
భార్గవాదుల భంగపరచి ♦ సంతసము నయోధ్యకొచ్చి
బట్టాభిషేకము నంద దలప ♦
కైకవరముల ♦ కానకేగి, కాంతబాసిన ।శ్రీరామరామ।

3. తరువ్వామాటున నుండి ♦ తారాపతి సేసి ♦
ఘనముగ సేతుబం ♦ ధన మొప్ప జేసి ♦
లంకలో జొచ్చి యా ♦ రావణు దెగసేసి ♦
రావణానుజునకు ♦ రాజ్యంబు నిచ్చి ♦ యా ♦
నారితో, న,యోధ్య ♦ పురి కేతెంచిన ♦ శ్రీ ♦
రఘుకులసోమా ♦ రామా ♦
సురులు మెచ్చగ ♦ సురుచిరంబుగ ♦
కుసుమవర్షములెల్ల గురియగ.
పట్టాభిషేక మ,హోత్సవమా ♦
నేత్రోత్సవ, మహోత్సవంబై ♦ వెలసీన ♦ రామా ♦
||శ్రీరామరామా||

38. లక్ష్మి - మంగళహారతి.

"రమణీ మంగళమనరే-కమలాలయకు"-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. మంగళమని పాడరే♦శ్రీమహాలక్ష్మికి మంగళమనిపాడ♦రే

అనుపల్లవి:—

శిరులనొసగు, శ్రీలక్ష్మికీ ♦ సరసి, రుహాదళనేత్రికీ ♦
మొలకనవ్వుల, కలికి మిన్నకు ♦ కమలనేత్రుని,
హృదయ సదనకు ।మంగ।

2. మృదు, మధురభాషిణికీ ♦ సౌభాగ్య, సంపాద్యా,
సంపత్కారిణికీ ♦
శుభము లొసగు సుగాత్రికీ ♦ సర్వజన సూమిత్రకూ
భూతదయ సుగుణాపేతకు ♦ భూరి కరుణాసాంద్రకూ
।మంగ।

3. ప్రవిమల శుభమందిరకూ ♦ ఇంతులంతా పూజించు,
సుందరేందిరకూ ♦
సరసిజాదళపాణికీ ♦ నిత్యశుభకల్యాణికీ ♦
నళినగర్భుని శ్రీరాణికి ♦ సాధుగుణ శ్రేణికీ ।మంగ।

4. అళినీలానిభకుంతలకూ♦మధురాసా, మొల్కుపల్కుల,
శాకుంతలకు ♦
సర్వవనితా మిత్రకూ ♦ దురితలతికలవిత్రకూ ♦
లక్ష్మీశారదనుత పవిత్రికూ♦ క్షీరసాగరవరపుత్రికి♦ జయ
।మంగళం।

39. శ్రీ రా మ స్తు తి.

"భవానీ, శివానీ-భక్తపోషణీ-ముక్తిదాయని-శక్తిరూపిణీ"
అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. రఘువరా ♦ రఘువరా ♦ రాజశేఖరా ♦ జానకీవరా ♦
సద్గుణాకరా.

అనుపల్లవి:—

శ్రీరామ, నృపలలామ, పరంధామ ♦
నిన్నేనమ్మియుందు ♦ నిరతంబు నినుగొందు ♦
నను గృపజూడుమా |రఘువరా రఘువరా|

2. దీనపోషణ ♦ పాపహరణ ♦ దయాభరణ ♦
దిక్కునీవే యని ♦ మక్కువతో నిన్ను ♦ నమ్మిభజించితి
|రఘువరా రఘువరా|

3. లక్ష్మీశార ♦ దాదివినుత ♦ భక్తముదిత ♦
రక్షించుమో దేవ ♦ పక్షివాహన జగ ♦ ద్రక్షాక వేడితి
|రఘువరా ♦ రఘువరా||

40. శ్రీ కృ ష్ణ సం కీ ర్త న ము.

"శ్రీరామా నీకు కర్పూరా హారతి దే-సీతా దేవికి ముత్యాలాహారతి దే"

అను పాటవరస.

పాట.

1. శ్రీకృష్ణా ♦ ననుగావా ♦ నీవెగావా ♦
హాకృష్ణా ♦ ననుగా,వా ♦ వేగరావా |శ్రీకృష్ణా|

2. నిను బొగడా, నాతరమె ♦ శ్రీకృష్ణా ♦
మముగృప ♦ జూచి ♦ గావ,వా ♦ మాధవా |శ్రీకృష్ణా|

3. హాకృష్ణా ♦ యనుచు ♦ ఆద్రౌపతీ వేడ ♦
వలువలిచ్చి ♦ బ్రోవలేదా ♦ మాధవా |శ్రీకృష్ణా|

4. అలకుచేలునీ ♦ అడుకులారగించీ ♦
అభయములిచ్చీ ♦ గావలేదా♦ ఓ,మాధవా |శ్రీకృష్ణా|

5. కోరినవరము లిచ్చి ♦ గోవింద నాకై ♦
కోమలాంగా ♦ గావ,రా,వా ♦ మాధవా |శ్రీకృష్ణా|

6. కరినిగాచినరీతి ♦ కమలాక్ష నీ ♦
లక్ష్మీ♦ శారదలా♦గావా,రా,వా, మాధవా |శ్రీకృష్ణా|

41. అంబ మంగళ హారతి.

"అంబశాపై, నీదయా, రాదుగదా". అను పాటవరస.

పాట.

1. మంగళమో ♦ నీకూ ♦ మహిషాసురా, మర్దనీ ♦
మగువరో ♦ నాయీ ♦ మంగళా, మందుకోనూ
|మంగళా|

2. పరమేశు, రాణీ ♦ భక్తవత్సలి ♦ నా ♦
పాపములెల్లా ద్రుంచు ♦ పాపవిమోచనీ |మంగళా|

3. సారసనేత్రీ ♦ సారభగాత్రీ ♦
నిత్యమూ ♦ నిను నే ♦ నెదసమ్మియుంటీని |మంగళా|

4. కోరికలెల్లా దీర్చే ♦ కోమలాంగీ నీకు ♦
కర్పూరహారతీ ♦ కరుణతో గైకోనూ |మంగళా|

5. కాంతలనెల్లా గాచే కాత్యాయనీవనీ ♦
లక్ష్మీశారదలూ నిను♦ లక్ష్యముతో ♦ వేడేదరూ
|మంగళా|

42. తలుపుదగ్గర పాట.

"భాలా- తలుపుతీయుమా"- అను పైపాటవరస.

పాట.

పల్లవి:—

1. సత్యా ♦ తలుపూతీయుమా ♦ జాలా ♦ మేలా ♦
జేసేదవేల ♦ తలుపూతీయుమా ♦

చరణము:—

2. సారసనేత్రి♦చాలగబడలితే♦సఖియా తలుపూతీయుమా♦
సరగున నీవు ♦ సఖియా తలుపూతీయుమా.

3. రాధారమణీ♦ ఇల్లని యెంచితో♦ నాధా,రాధాగాదిదీ♦
నగులాటలేల ♦ భామా తలుపుతీయనూ.

4. రాధాగృహామూ ♦ నేనెన్న డెరుగనే♦నారీ, నన్నిటులాడకే♦
మరియాదకాదే ♦ భామా తలుపూతీయుమా.

5. మానినిలోకప్రశస్తా♦సీ,మర్యాదలేలను♦మారాడకనుప్రేమ్యా
మదనజనకా ♦ మారాడకను ప్రేమ్యా.

6. నారదుడిచ్చిన♦పారుజాత మిదిగో♦నారీ,తలుపుతీయుమా
చేకొనుమో ♦ నారీ, తలుపుతీయుమా ♦

7. పరమపురుషానిన్♦బరుషములాడితి♦పాటింపకుమానాధా
నన్నేలుమా ♦ కృష్ణా ♦ తలుపుతీసితీ ♦

43. బంతుల పాట.

"తొలి నే జేసిన పూజాఫలము"- అను పాటవరస.

1. బంతులనాడుమ ♦ బాలికామణీ ♦ సరగున నీపతి ♦
సరసను జేరి ♦

2. పన్నుగ పరచిన ♦ పాన్పుపై జేరి ♦
ఇంతులతలలో, చామంతివి నీవి ♦
బంతిని చేకొని ♦ బంతులనాడుమ |బంతులనాడుమ|

3. చామంతీపూల ♦ చెండ్లను చేకొని ♦
చెలియలందరు జూడ ♦ చెండ్లనాడుమ వేగ ♦
పంతము శాయక ♦ కాంతుతో గూడుక ♦ |బంతుల||

44. శ్రీకృష్ణుని మంగళహారతి.

"మానసుకు వచ్చిన-మంచిప్రియుడు లేని"- అను పాటవరస.

స్వరము.

ద సా స సా–సా స సా–స రీ స స–స ని ని ద–ద ప దా–
ద దా స రి – గ గా గ్గ రి – స రి గ మ పా –
ము గా రి స – సా సా – మ గ రి స ని ద –

పాట.

1. కర్పూర హారతీ ♦ కాంతలందరు దెచ్చి ♦
కమలాక్షున కిడరే ♦ (ఎఎఎఏ) ♦
కనక, పళ్లెర ♦ ములతో ♦ ఒఒఒఒ.

2. పురుషోత్తమునికీ ♦ పుష్పములనూ దెచ్చీ ♦
పూజలు చేయరే ♦ (ఎఎఎఏ) ♦
పూబోణు,లారా ♦ అఅఅఅ ♦

3. ఆదిమధ్యాంతారహితు ♦ డానందరూపూడే ♦
అఖిల జగములకూ ♦
ఆధారు, డతడే ♦ ఎఎఎఎ

4. పన్నగశయనుడే ♦ పాపసంహారు డే ♦
బంధములనుబాపీ ♦ ఇఇఇ-ఈ
పాలించువాడే ♦ ఎఎఎఎ ♦

5. జనని జనకులాకూ ♦ చరలు విడిపించి ♦
దుష్టకంసాసురునీ ♦ ఇ-ఈ ♦
దునుమాడినాడే ♦ ఎఎఎఎ ♦

6. శరణన్న కుబ్జా ♦ శాపమెల్లా ద్రోలి ♦
ముక్తినొసగినా ♦ అఅ ♦
మోక్షదాయకూడే ♦ ఎఎఎఎ ♦

7. కాంతలగాచే ♦ కరుణాళుడవని ♦
శారద,లక్ష్మీ,స్త్రీ, కాంతలు వేడిరీ ♦
కరుణింప రా ♦ వా అలలల.

45. శ్రీ రా ము ని కి - హా ర తి.

"బాలా-తలు పుతీయు మా-బా లా-మేలా-తా ళాగ జాలు"-అను పాటవరస

స్వరము.

పా పా పా - ద ద పా మ గా - రి రి మా - రి రి మా.
రా మా నీ - కి దె హా ర తీ - ర మ ఆ - ర మ ణా
ద ద దా దా - దా ని ద -
ర వి కూ లా - సో మ అ -
ప ప ప ప - ప ని సా - ని ద ని స - ని ని దా -
స క లము - బ్రో ఒ చే - స ద యు డ - వ ని నా -
ప ప పా ప -
మ ది నీ నె -

దా పా మ గా - ద ద దా ద ని ద -
రా న మ్మి తీ - న ను బ్రో వు మ అ -

పాట.

పల్లవి:—

1. రామా నీ ♦ కిదె హారతీ ♦ రమా ♦ రమణా ♦
రవికులసోమా |రామా నీకిదె హారతీ|

చరణము:—

2. సకలము బ్రోచే♦ సదయుడ, వని నే♦మదినీ♦ నెరనమ్మితీ♦
ననుబ్రోవుమా |రామా నీకిదె హారతీ|

3. పావనతామ నా ♦ పాపములెల్ల ద్రోలి ♦
పాలింపుమా వేగమే ♦
సరగున నన్ ♦ బాలింపుమా వేగమే.

4. రఘునాథుడవై ♦ రావణుదున్మించిన ♦
రణభీకరా శ్రీరామా ♦
గుణధామా ♦ రామానీకిదే హారతీ ♦

5. కోదండరామ నే ♦ నీదండజేరితి♦ పుండరీకనయనా♦
బ్రోవుమా, మము ♦ భక్తితో నిదె యిచ్చితి ♦
|రామ నీకిదె హారతీ|

46. తలుపుదగ్గరపాట.

"సీతమ్మా నీభర్తాపేరు జెప్పవమ్మా" - అను పాటవరస.

పాట.

1. బాలికామణీ నీ♦ భర్తానామము జెల్పు ♦
ప్రేమాతో వినియెదము ♦
మేమెంతో ♦ ప్రేమతో వినియెదము .

2. నామ మారయనేల ♦ నారీమణులార ♦
గుణములెన్నగవలెగా ♦
నానాథుడు ♦ సుగుణాభిరాముడేగా.

3. సుగుణాభిరాములు ♦ సుదతి, ఎందరోగలరు ♦
తేటపఱుట యెట్లు ♦
నీ నాథునిపేరు ♦ సురుచిరముగ దెల్పుమా.

4. గుణవయో రూపములు♦ కుదురు నెన్నగవలె ♦
నామ మెన్నగనేలనూ ♦
నానాథుడు ♦ సురుచిరాకారుడమ్మా.

5. రూపగుణసంపన్ను ♦ లెందరో గలరిందు ♦
ఎట్లు తెలియూనమ్మా ♦
నీపతిపేరు ♦ తెలియబల్కుము వేగమే.

6. నామము విననేల ♦ నీమముతో మీరు ♦
విద్యాగనవలెనూ ♦
నానాథుడు ♦ విద్యాసాగరుడమ్మా.

7. విద్యాసాగరులు ♦ వెలదీ, ఎందరో గలరు ♦
వివరించుటది యెట్లు ♦
నీపతిపేరు ♦ వివరముగ దెల్పుమా.

8. వివరముగ దెలిపెద ♦ వెలదులార వినుడి ♦
సత్కులశీలుడమ్మ ♦
నానాథుడు ♦ సరసనద్వివేకుడమ్మ.

9. సత్కులశీలురు ♦ సఖిరో, యెందరోగలరు ♦
నామమెరుక పడునా ♦
నీపతిపేరు ♦ సాకల్యముగ దెల్పుమా.

10. గుణవయోరూప ♦ ఘన సచ్ఛీలుడమ్మ ♦
విశదపడినదటె ♦
నానాథుడు లోకారాధ్యుడమ్మా.

11. గుణవయోరూప ♦ సత్కులశీలములుగల ♦
ఘనులు ఘనముగ గలరు ♦
నీపతిపేరు ♦ యెరుకపరుపరాదటె.

12. సకలలోకారాధ్య ♦ సద్గుణ పవిత్రాపుడే ♦
సర్వమానిస్తుతుడే ♦
సల్లక్షణ ♦ రామచంద్రుడు గదరే.

47. తత్త్వము.

[“జయజగదీశ హరే” గాంధీ-జననీ సాధ్వీ' -అను పాటవరుస.

పాట.

1. వందనా మానవామా ♦ వందనా మను మనసా ♦
పొందుగా శ్రీహరినీ ♦ కిందందు సుఖమిచ్చూ |వందనా|

2. భవసాగరంబునకూ ♦ బ్రహ్మాండమగునోడా ♦
నోడయగు శ్రీహరీ ♦ జాడ గనుగొను వేగా |వందనా|

3. సంచితమేలానే ♦ జేసేదవే పాపా ♦
సంచయము వెనుదగిలీ ♦ ముంచు నిను మునుముందూ
|వందనా|

4. చంచలాక్షులగూడి ♦ సంచరించుటచే నీ ♦
చంచలామగు మనసూ ♦ నుంచలేవా హరిపై |వందనా|

5. పంచేంద్రియములానూ ♦ అంకించి పట్టీ యా ♦
అరిషడ్వర్గములా ♦ నుంకించిదోలుసుమా |వందనా|

6. నిత్యసంతుష్టివై ♦ సత్యసంధుండావై ♦
నిత్యమానందము నా ♦ ధ్యాత్మజ్ఞానము నొందుమా
|వందనా|

7. వితరణముగా నీ ♦ వుపకృతుల్ సల్పుచునూ ♦
భూతదయాపరుడావై ♦ బుద్ధి హరిపై నిల్పు |వందనా|

8. లక్ష్మీశారద వరదుం ♦ డగు లక్ష్మీనాథూనీ ♦
మది సదాదలచూచుమా ♦ ముదమందగనే ఘనునా |వందనా|

48. భ జ న - త త్వ కీ ర్త న.

"ఏదయ్యా లక్ష్మణ సీతా-పర్ణశాలాలో లేదెందు చేతో"-అనుపాటవరుస

పాట.

1. ఎంతాపోషించీ, పెం ♦ చీనా ♦
వల్లకాటీకే, యీపాడు ♦ దేహం ♦
నాదీ, నీదను భ్రామా ♦ జెందేద వే ♦ లానే ♦
యేదీ, నీతోరాదు ♦ వాదూలాడాకయ్యా |ఎంతా|

2. దారా, పుత్రూలూ, రా ♦ రయ్యా ♦
ధన,ధాన్యాలూ, వెంటా రా ♦ వయ్యా ♦
భ్రమజెందేదా, వేల ♦ భ్రిమజెందెదా వేల ♦
మంచీ చెడ్డాలే, నీ♦వెంటా వచ్చూనయ్యా. |ఎంతా|

3. చీమూనెత్తురు, కూడి ♦ యున్నా ♦
వట్టి, మాంసాపు కండాలివి ♦ యున్నా ♦
యేలా, భ్రమజెందేద ♦ వేలా భ్రిమజెందేద ♦
మలమూత్రిముల, నిండి♦రోతాపుట్టు దేహం|ఎంతా|

4. తోలూబొమ్మలాట ♦ లన్నా ♦
వట్టి మాయా బొమ్మలాటా ♦ లన్నా ♦
మాటిమాటికి జూడ ♦ మాయమహాలెరుగావ ♦
బూటాకామైనట్టి ♦ ఓటిబుట్టా యిది |ఎంతా|

5. చుట్టాల్, పక్కాలున్న - మాలె -
డబ్బు, చుట్టాలె, వారు నీ - కయ్యా -
పుట్టీనదాదిగ - కష్టాలె నీకయ్యా -
వట్టీ భ్రమజెంద, కిది వట్టీదేహ-మయ్యా ।ఎంతా।
6. లక్ష్మీశారద పల్కులెంచీ -
యూహాడిగోల్వు మదిలోన - నుంచి -
అదె మంచితోవా నీ - కదియే మంచి - తోవ -
ఆనందమిచ్చూ - పరమానందమదె,యిచ్చు ।ఎంతా।

49. లా లి పా ట.

1. శ్రీరామచంద్ర,యో - సురభిగుణసాంద్రా -
లావణ్యశీల, యో - రఘు,రామచంద్రా -
లాలియనుచూ నిన్ను - జోలబాడెదనూ -
నిదురబోగదవయ్యా - నీలవర్ణుండ ।లాలీ।
2. బ్రహ్మాండమైనట్టి - భమిడీ గొలుసులతో -
నమరించి యున్నట్టి - ఆడోలికందూ -
పన్నుగాపరచినా - పట్టుపరుపులపై -
పవళించు నాతనయ - పాటపాడెదనూ ।లాలీ।

3. సురలు మెచ్చగ - సూర్యవంశంబునందూ -
సురుచిరంబుగ - నుద్భవించి నాతండ్రీ -
సరసీరుహానేత్ర - సఖులతో గూడి -
సంతసంబున వృద్ధి - నొందుమో తండ్రీ |లాలీ|

4. అరవిందలోచనా - నా చిన్నితనయా -
ఐశ్వర్యవిభవంబు - లతిశయిల్లగనూ -
సతతంబు శ్రీలక్ష్మి - శారదలు నీకూ -
సేవజేసెదరయ్యా - శ్రీరామచంద్రా |లాలీ|

50. శ్రీ కృ ష్ణ స్త వ ము.

"పాండవేయులార - నా ప్రాణనాథులార" - అను పాటవరస.

పాట.

1. కృష్ణ - నిన్ను గొల్చెదము - కృపనుజూపి బ్రోవుమా -
శ్రీ... కృష్ణ - గొల్చెదము - కృపనుజూపి - బ్రోవుమా -

2. ఇంతపంతమేలా - నీకు - దంతివరద, శ్రీధరా -
పరమపురుష - పాపరహిత - పామరులను బ్రోవవా -
మురళీధరలోలా - నీవె దిక్కని నమ్మితిని |శ్రీకృష్ణ|

3. కేశవమురారీ నీ-లక్ష్మిశారదలను గావు -
గోకులగోపాలా - నీవె దిక్కని మది నమ్మితిన్ |శ్రీకృష్ణ|

51. ఉమా - రమా - భారతులకు, హారతి.

కాంభోజిరాగము_ఆదితాళము.

వందనంబొనరింతు చేకొనుడీ-భువివందరికి నే"-అను పాటవరస.

స్వరము.

పల్లవి:—

సా...ధ పా...మ గా రి సా - గ సా......
హా...ర తీ...యు మా ర మా - స తీ ......

స ని ధ ప - మ గ మ గ ప ద - } హా -
హ అ ర ఆ అ తి గొ ను మి చె -

అనుపల్లవి:—

సా ... రి గా గ గ - గా ... గ గా మ గ -
హా ... ర తీ గొను - పా ... ర్వ తీ ర మ -

గ రీ గ సా ... రి ... సా ... రి గ రి రీ ......
అ ఆ స తీ ... స ... రా ... అ అ స్వ తీ.......

దా...గ రి స స స-స ని ధ ప మ గ ప ద-
సౌ...భ అ అ గ్య సా-హి ఇ ఇ త్య సు ఉ శ్రీ ఇ -

సా...ని ద ద పా ...ని ద ప మ గ ప ద- } భా-
దా...త ల గు మా...మ అ త ల ఆ ర అ-

పాట.

పల్లవి:—

భారతీ, యుమా, రమా-సతీ-
హారాతి, గొనుడిదె-భా,రతీ, రమా, యుమా-సతీ.

అనుపల్లవి:—

1. హా,రతీ, గొను, పా-ర్వతీ, ర-మా,సతీ, స-రాస్వతీ -
సౌభాగ్య, సా - హిత్యసు, శ్రీ - దాతలగు, మా -
మాతలారా |భారతీ|

2. కరుణ, జూచీ-గావుడీ యూ-మా, రమా, శ్రీ-భారతీ-
సంపదాలా-రోగ్యసద్బు-ద్ధూల నొసగే-మాతలగుచో
|భారతీ|

3. జ్ఞాన దీ-పకులైన శ్రీ-రమ, వాణి శ్రీ, శా-ర్వా-ణిదే-
రత్నజ్యోతుల - హారతీగొని-జ్ఞానసంపా-ద్యుతల జేయుడి
|భారతీ|

4. కీర్తివంతలు - కాంతలూ - భువికాంతల-సత్సేవ్యలూ-
సంతతముశ్రీ-మంతయుత సౌ-భాగ్యవతులా-జేయుడీమము
|భారతీ|

5. వందనములా గైకొనీ యీ - యింతులా, దీ-వింపుడీ-
నీ, గదశ్యా - మాంగి లక్ష్మి - భా,రతీ, సతీ -
మణులగావుమ |భారతీ|

౫౨. మంగళహారతి.

"శ్రీరమణా జయహారతి గైకొను-మా రమణా"-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. కర్పూరహారాతి గైకొను - రమారమణా - కర్పూర॥

అనుపల్లవి:—

కర్పూరహారాతి - కరుణాత్తో గైకొనుము -
కరిరాజవరదా శ్రీ - కమలలోచనా ।కర్పూర॥

2. దీనరక్షక వాసుదేవ - దైత్యవినాశా హరి -
నారదార్చిత, దివ్య - నాగశయనా ।కర్పూర॥

3. పరబ్రహ్మరూపా నీ - పాదములే నమ్మియుంటి -
సతతాము నీనామ - స్మరణ జేసెదా ।కర్పూర॥

4. లక్ష్మిశారదాది వినుత - అచ్యుత జనార్ధాన -
ఆదిదేవ, గోపాల - బాలకృష్ణా కర్పూర॥

౫౩. తత్వము.

"ఎంతపాపజాతి నేనైతి-శ్రీరామరామా"-అను పాటవరుస.

పల్లవి:—

1. ఏమి మాయాజన్మమో జీవా - ఓ పాపు జీవా -
ఇదేమి మాయా - జన్మమయ్యె యో॥

అనుపల్లవి:—

ఏమి మాయాజన్మమే నీ - వెగిరిపోయేటప్పుడూ -
నీవెంట నెవ్వరు రారు నమ్మమ - వచ్చినా,
యాకాటివరకే |యేమి|

2. తల్లిదండ్రులూ, లన్నదమ్ములూ -
దారా,పుత్రులు బంధువర్గము యెందరున్నానూ -
రొమ్ముబాదుకు,నెత్తి మొత్తుకు -
నమ్మమా, నీవాద్దనుండీ -
కాటివరకూ సాగనంపీ - మరలి వచ్చేవారె సుమా |యేమి|

3. సిరులు సంపదలెల్ల జూచుకునీ - ఓ పాడుమనసా -
మురియుటా నీమూర్ఖమేసుమా -
కలిగినంతా యవనిలోన - దానధర్మముచేసుకున్నా -
ఆసిరియె నీ,వెంటవచ్చును-నమ్ముమా, యోవెఱ్ఱిమనసా |యేమి||

4. అవనిలో నెన్నాళ్లు బ్రతికినా - ఓపాడుజీవా -
యెప్పుడో, యేఘడియయందూనో -
చప్పుడూ గాకుండగానూ - గుప్పునా గాలిలో గలసి-
యెగిరిపోవును, ఇప్పుడే - హరిగొల్వు మనసా |యేమి|

చ. లక్ష్మీశారద,ను తుష్టికైనట్టి - శ్రీహరిని గొల్వుము -
ఒప్పుగా కైవల్య మిచ్చుగదా -
రక్షకూడైన జగ - ద్రక్షకూనీ గొల్చి మదిని -
రక్షిమీరా, ముక్తికై నీవు-భక్తితో గొల్వవె,మనసా॥
।యేమి॥

54. స ర స్వ తీ స్త వ ము.

నాటకురంజి-రాగము-మిశ్రగతి తాళము

పల్లవి:—

ద ద సా . . . . రి రి రి రీ గీ గ రి స సా సా -
శ ర ణా . . . . క రు ణ జూ పు మ అ అ ఆ ఆ -
గ రి గ రి స సా-స రి రి స ని దా దా సా ని దా-
స్వ అ అ అ ర్ణ గా-ర్భు ఉ ని ఇ రా ణీ వీ ణా పా ణీ-
ద ని సా ని ద ని పా -
వ అ ణీ నీ కు ఉ ఊ -

అనుపల్లవి:—

మ గ మా ని దా-ద ని సా ని సా-రి రి గ రి స సా-
శ ర ణా శ ర్వా-ణ ం టీ ని నూ-క అ రు ఉ ణిం చూ-
ని స ని ద ప పా -
మ అ అ అ ము ఊ -

"నూడిరే-హారతీగళా-చూరన-పీతాంనద"-అను అరవ పాటవరస.

పాట

పల్లవి:—

1. శరణూ ♦ కరుణ జూడూమా ♦
స్వర్ణగ♦ ర్భాసీరాణి♦ వీణాపాణీ♦ వాణీనీకూ |శరణూ|
అనుపల్లవి:—
శరణూ శరణంటి ♦ నిను కరూ♦ ణించూమా మమూ—
కమలానే ♦ తీ్రసూగా ♦ తీ్రసారా ♦ స్వతీ, ఇదే
|శరణూ|

2. మణీగణ ♦ భూషీణీ మం ♦ జూలా సూభాషిణీ ♦
అళినీలకుం ♦ తలవేణి యూ ♦ శ్రితజనసం ♦ తోషీణిదే
|శరణూ|

3. సంగీతా, సా ♦ హిత్యావిద్యా, వీ ♦ శారదా ♦
లక్ష్మీశా♦ రదలన్ కరూ♦ణించూమ శ్రీ♦ భారాతిదే
|శరణూ|

55. పార్వతీ-మంగళహారతి.

"అహా మాత శ్యామలా-హైమవాతీ"-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. గానుమిదే, హారతీ, హైమవాతీ ♦
శంకారా, ప్రియనాతీ ♦ జగదేశా, భగవతీ ♦

అనుపల్లవి:—

నిన్నె నమ్మియుంటి నన్ను ♦ కరుణజూడుమమాత్ర ♦
దుర్గా♦అపవర్గా♦ననుబ్రోవు, సత్యమార్గా |గొనుమిదే|

2. శ్రీ సదాశివునిరాణి ♦ ఓసత్యవాణి బ్రోవుమా♦
హే,సకల జగద్రక్షకి♦దీనపోషకీ తల్లి |గొనుమిదే|

3. జగదేకామాత, ఓ ♦ సత్కుల సంజాతా ♦
హిమవత్ సుజాతా ♦ కరుణించు నాదుమాతా ♦
శారదలక్ష్మికాంతలిచ్చు ♦ హారతిగొను పార్వతీ
|గొనుమిదే|

56. శ్రీ రా మ - మం గ ళ హా ర తి.

రామచంద్ర, బ్రోవవేమిరా.-అను పాటవరస.

పాట.

వల్లవి:—

1. హారతి ♦ చ్చెదా, నిదే, గొనూ ♦ శ్రీరామచంద్రా
|హారతి |

అనుపల్లవి:—

హారాతి గై కొను ♦ నారాదాదీనుత ♦ నీరాజనేత్రా ♦
నిగమాదిస్తోత్రా ♦ వారిజాక్షు, వీరశేఖరా ♦
వందితవరదా ♦ ఆనందా, చిదానంద |హారతి|

2. కౌసల్యపుత్రా ♦ కమనీయగాత్రా ♦ కరిరాజమిత్రా ♦
దురితాలవిత్రా ♦ కరుణజూచి గాపాడుమా ♦
కనకాంబరాధార ♦ కందర్పసుందర |హారతి|

3. సౌమిత్రి భరత ♦శత్రుఘ్న ప్రముఖుల్ ♦ చామారములా,
వీచుచుండగా ♦ లక్ష్మీశారదాది, వీనుతా ♦
సీతామహాలక్ష్మీ ♦ వామాంకమున నుండ |హారతి|

57. బువ్వంబంతి పాట.

"చూడ చూడాగా చోద్యమూ-చేడో"-అను పాటవరస.

పాట.

పల్లవి: —

1. సీతారామూలా బువ్వమూ ♦ రమణూలారా♦మానా♦
కెంత సంతానామాయెనే ♦

అనుపల్లవి:—

పచ్చనీతోరాణాల్ ♦ హెచ్చుగా గట్టినా♦ముత్యమూలా
పందీటిలో ♦ రత్నా, ధగితముగా |సీతారా|

2. దండిగా హాల్వాపురీ ♦ మెండైన పిండీవంటల్ ♦
లడ్డూజిలేబీ వడ్డనల్ ♦
చేడె లొడ్డించిరీ |సీతారా|

౩. ఒప్పైన అప్పాడముల్ ♦ ఒడియమూలావడల్ ♦
వింతవింతాలౌ కూరలూ ♦
వనితారో చూడమూ |సీతారా|

4. సన్నబియ్యపు పాయసం ♦ సరసాన్నమూ లొడ్డించే ♦
శారదాలక్ష్మి సుతుడౌ ♦
సీతాతో గూడి ♦ ఆరగించూమా బువ్వమూ |సీతారా|

58. త త్వ ము.

సమయమూ మించీదిరా-సరగునా లేచీరారా-అను పాటవరుస.

పాట.

1. ముప్పు తప్పాదే జీవా ♦ తిప్పలున్నావే నీకూ ♦
తప్పకా హరినీమదీ♦ ఒప్పుగా భజియించుమా |ముప్పు|

2. మాయ సంసారంబునా ♦ మ్రగ్గియుండాకే జీవా ♦
ఎగ్గులెంచాబోకుమా ♦ యెవరికివారే సుమా |ముప్పు|

3. చుట్టమూలా నమ్మకే ♦ ద్రవ్యచుట్టాలేసుమా ♦
ద్రవ్యమూ లేకున్న నీ ♦దరికి జేరరు నమ్ముమా |ముప్పు|

4. దేహబలమూ జూచీ నీ ♦ వేల భ్రమజెందేదవే ♦
బుద్బుదా మిా దేహమూ♦పుట్టుటా గిట్టాటకే |ముప్పు|

5. ఇతరులా నిందించకే ♦ వెతలజెందెదవూ నీవూ ♦
సతతమూ నూపక్రుతుల్ ♦ సల్పగా మదినెంచుమా |ముప్పు|

6. చంచలామగు నీసిరి ♦ శాశ్వతామని యెంచకూ ♦
సంచితా పాపాపుణ్యా ♦ లవియె నీవెంటావచ్చూ |ముప్పు|

7. సతిపతూలనగా వట్టీ ♦ భ్రమలె నమ్మూమూ మదీ ♦
వానకాలపు కాల్వలా ♦ వాటితీరానే జీవా |ముప్పు|

8. పతితనూజూలుండినా ♦ బంధువర్గము లుండినా ♦
గాలిగాలీలో జేరా ♦ కాటి యగ్నినిన్ గలిపెదరూ |ముప్పు|

9. లక్ష్మిశారద వరదుడా ♦ లక్ష్మినాధుని గొల్వుమా ♦
రక్షకూడార్తాజనా ♦ మోక్షప్రదాయాకుడా |ముప్పు|

59. అత్త వారింటికి అంపు పాట.

"దశరాధరాజా, ఆ సీతా బాధలు దెల్ప తరమా"-అను పాటవరస.

పాట.

పల్లవి:—

1. అమ్మా, మాయమ్మా ♦ అత్తవారింటి, కంపేదమమ్మా.

అనుపల్లవి:—

అతివినయముతో ♦ నీవచట వర్తించూచూ ♦

అత్తామామలయందూ ♦ అనురాగమూ జూపీ ♦

అనుదినంబున, అత్తమామల, భక్తితో పూజించుచుండీ ♦
తల్లిదండ్రుల వంశమునకూ ♦ వన్నె తెమ్మా కన్నతల్లీ
|అమ్మా|

2. పుట్టిన దాదీ ♦ పట్టినిన్నూ విడచీ నేనరుగా ♦
ఎట్టివారికినైనా ♦ పట్టినంపుటాగలదూ ♦
అక్కటా నీదు వియోగం ♦ బెట్లు భరియింపగా నోపుదూ♦
గట్టిగా ప్రాణములు నీపై♦బెట్టి పంపుచు నుంటినబలా
|అమ్మా|

3. అన్నాము కలిపీ ♦ అమ్మతినుమనినా♦ తినేర వమ్మా♦
అంచరూనా, నీ ♦ అత్తామబిడ్డలనూ ♦
బావలా, మరదూల మన్నన ♦ బాగుగా సల్పాచునీవు♦
వారి బిడ్డల నీతనూజుల ♦ వలెను భావింపుమా తల్లీ
|అమ్మా|

4. ఇరుగూపొరుగిండ్లా ♦ కరుగగాబోకే, వరుడైననీదూ♦
అత్తామామలు పెద్దా ♦ లా జ్ఞాలేకుండాగా ♦
తుంటరీవారుండి ని ♦ న్నిలుగెంటజూచెదరమ్మ నాదూ
పల్కులాలించీ ♦ యత్తిలుపరువు నిల్పుమ కన్నతల్లీ
|అమ్మా|

5. పతినీపై కోపా♦పడు సమయమూనా, అతి శాంతవతివై♦
పల్కూలా తేనీయా ♦ లొల్కామాట్లాడుమా ♦

భోగినైనా, త్యాగినైనా♦ విరాగినైనను, జోగినైనా♦
భారతీరమణులకెల్లా ♦ పతియె గతియని నమ్మమదినీ
|అమ్మా|

6. వాడాచేడియాలా ♦ జెల్మిజేసుకునీ చరియించుమమ్మా♦
సిరు లశాశ్వతమూ♦ లాసీతాసావిత్రివలెనూ
కీర్తి గాంచీ♦లక్ష్మీశారద పల్కులాలించి మదినీ ♦
సంపదల్ సౌభాగ్య శ్రీలతో♦ సతతమూ వర్ధిల్లు మమ్మా
|అమ్మా|

60. కట్నముల పాట.

కృష్ణమ్మా-గోపాలు, బాలా-కృష్ణమ్మా-అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. కట్నా ♦ మూ ♦ లంద,బోకండమ్మా ♦
ఓయమ్మా, లారా♦వర♦కట్నా♦మూ♦గోరబోకండమ్మా♦

అనువల్లవి:—

కట్నములండిన ♦ తనయుల విక్రయ ♦
మక్రమంబని, మీ♦ మదినెంచూడీ |కట్నామూ|

2. సంసా♦రా♦సాగరము, నీదుటకూ ♦
గృహస్థా♦లా,కూ♦కష్టా,మూ, పారమైయున్నదిగా♦
కట్నములందుకు ♦ కష్టపరంపర ♦
తోడిగృహస్థుల ♦ నంద జేయకుడీ |కట్నామూ|

3. ఇచ్చి ♦ పు,చ్చూ ♦ కొనుటాలెల్లా ♦
వాణిజ్యా, వ్యాపారా♦మై♦తనరు♦చుండుగదమ్మా♦
వ్యావహారికో ♦ ద్వాహాము చేసిన ♦
పరమా♦ర్థా♦సిద్ధీ, లేదమ్మా |కట్నామూ|

4. కట్నామూ ♦ పుచ్చుకున్నా, క్షణమే ♦
మీ,కోమా♦గూడా♦కోడ్యా,లీ, కమ్మ్రైడై, పోయేగా ♦
అమ్మ్రడగుటచే ♦ వారికధీనుడు ♦
కొడుకు కోడలూ ♦ మీకెల్లగుదురు |కట్నామూ|

5. ధీమం-తూ_లైన వా,రెల్లపుడూ -
తమకన్నా-చిన్నా-స్థితిలో, నున్న, కన్యను పెచ్చుక ♦
తమకన్నా,సా-మంతుల కెప్పుడూ -
కన్యనిచ్చి, సు-ఖింపజూచెదరు |కట్నామూ|

6. సామం - తూ-లైన వారీకెపుడూ -
కన్యాకా-నిచ్చి-మీకన్నా-చిన్న, స్థితిలోనున్నా -
కన్యను దెచ్చుట - కట్నము గోరకె -
అదియె ధర్మమని - మదినెంచూతీ |కట్నామూ|

7. కోడాలీ-శుభ - లక్షాణామూాలే -
కోరూ-టుచీతా - మదియే-సౌభాగ్యములా గూర్చా -
అంతియెగాని - అర్ధరూపమున -
నందిన కట్నము-లట్టె నిలచునా ।కట్నామూ।

8. సిరులూ-శా-శ్వాతములాటమ్మా -
మీాతనయూ-లా-విద్యా,సుగూ,ణా లై, స్థిరమౌనమ్మా -
ఖండించీ, క-ట్నము నందిన-యూ
సిరి, మీాయుండ - నుండనొల్లదు ।కట్నామూ॥

61. దశావతారములు.

"పట్టాభిషేకము వినవె శాంకరి"- అను అధ్యాత్మరామాయణపు కీర్తన వరుస.

ఆనందభైరవి రాగము.

పాట.

పల్లవి:—

1. పరమపురుష-పతితపావనా-నీ-చరణకమలములనే,
మదిని చేరినమ్మితీ -

అనుపల్లవి:—

నారదాది భక్తులకును—సన్నుతిసేయు సుజ్ఞానులకును —
నారాయణ నీవెగా—శరణాగమయ్యా—కరుణామయా—
పరమపురుష, పతితపావనా—విశ్వంభర—విశ్వరూప—
విశ్వపాలనా—

2. మత్స్యరూపి పక్షిగాజొచ్చి యా—మ్రుచ్చు సోమకాసురునా—
గ్రుంచివైచితి—
దుర్మించి వేదములను బ్రహ్మకిచ్చిన ఓపరమపురుష—
హెచ్చుగ లోకములనూ—గాచీన, శ్రీమత్స్యావతార
|పరమపురుష పతితపావనా|

3. సురాసురులెల్ల, నబ్ధినీ—దరువగ మంధరములో,
మునిగియుండగా —
కూర్మాకృతి దాల్చితేవు—కూర్మమై గిరి మూపునెత్తి
సురవరులా, కమృతమిచ్చి—సంరక్షించిన—కూర్మావతారా
|పరమ|

4. ధరణి చాపచుట్టగా జుట్టగా—ధరను జీవకోట్లెల్ల తల్లడిల్లగా—
ధరణీ సంరక్షణార్థమా—హిరణ్యాక్షు గూల్చి—
శరణాగత త్రాణుడవై—కరుణించిన, శ్రీ—వరహావతారా
|పరమ|

5. భక్తుడౌ ప్రహ్లాద పరిముఖుడూ—భక్తిమీర ముక్తికై
నినుగొల్చుచుండగా —
రక్షించరె వల్లభుండు—నరకబాధ పెట్టుచుండ—

యుక్తిమీరదనుజుగూల్చి-భక్తుగాచిన శ్రీనృశింహావతార
|పరమ|

6. దానవేంద్రు బలినడంపగా- వటుగువై మూడడుగులూ
దానమడిగితీ-
దానమడిగిన దానవేంద్రు-ధరణీనణగద్రొక్కి- య-
య్యనిమిషుల, యభీష్టములను-దీర్చిన శ్రీ-వామనావతారా
|పరమ|

7. భీష్మప్రతిజ్ఞగొన్నయా-భీష్మాచార్యునకే నీవాచార్యుడవూ
ఆర్యునింట నుద్భవించి-యవనిపతుల ద్రుంచితీవు -
భాస్కరుడవై-ప్రభవిం-చిన శ్రీబార్గవావతారా |పరమ|

8. రఘువంశభూషణుడవై-పితృవాక్యపరిపాలనాపరుండవై
పితృవాక్య పాలనార్థ-మవనిజ సౌమిత్రులతో-
నడవికేగి అసురులా-నసురుల-గొన్న శ్రీ-రామావతారా
|పరమ|

9. కంసాదీ, ఖలులదుౡపనూ-యిద్ధరణి ధర్మస్థాపనా
తత్పరుండవై -
ధర్మసంస్థాపనార్థ-మవని నుద్భవించితీవు-
దుష్టశిక్షణ, శిష్టరక్షణ- బలరామయుత శ్రీ-కృష్ణావతారా
|పరమ|

10. ఆగర్భ శ్రీయుతుండవై-ఐశ్వర్యావిభవోన్నతుండ
వైననూ -
సర్వసంగత్యాగివై-ఇష్టసిద్ధార్థుడవై -

భూతదయా ప్రాముఖ్యత్తను-బోధించిన శ్రీబౌద్ధావతారా
|పరమ|

11. ధర్మంబూ లంచరించెగా-యధర్మమెల్ల వృద్ధినొంది
పరిజ్వరిల్లెగా -
కాలక్రమానుసరణి-కలికాలా ఖలులమర్చించి-
లోకసంరక్షణార్థ-మెపుడున్న-వింత్రో శ్రీ-కలికావతారా
|పరమ|

12. సృష్టిస్థితిలయాకారులౌ-బ్రహ్మవిష్ణు యీశ్వరా,
త్రిమూర్త్యాత్మకా -
లక్ష్మిశారదాది దివ్య-వనిత లా,ధ్యాతృలచే -
వందితుడౌ, విశ్వాకార-వందనము దే, గైకొనుమొ దేవ
|పరమ|

62. కీర్తన.

"ఇక వేమఁ దునే చెలియా" అను పాటవరస.

ఎదుకులకాంభోజి రాగము.

1. పల్లవి:—

రామా, నిన్నేనమ్మితీ ♦ శ్రీరామా, గుణధామా ♦
నన్నెటులా గాపాడేదో ♦

అనుపల్లవి:—

ముక్తికై, నేనితర ♦ భక్తీ, సలుపగలేను ♦
భక్తావత్సలనీదు ♦ భజనా జేసెదగాని |రామా|

2. చన్నీట, మునుగాగ ♦ చలిజెందు, నామేను ♦
చలిబాధ కోర్చి వె ♦ న్నిచ్చి మునుగగలేను |రామా|
3. దానాధర్మముజేసి ♦ ధన్యానౌదామన్న ♦
ఘనమూగా నావద్ద ♦ ధనమూలేదూ తండ్రి |రామా|
4. తీర్థాయాత్రలచే, కృ ♦ తార్థానౌదామన్న ♦
బడలీ నీమంబూల ♦ నడుపాజాలగలేను |రామా|
5. అతిథూల పూజించు ♦ విధి నే,నెరుగాను ♦
ఉపవాసవ్రతమూల ♦ నసలే జేయగలేను |రామా|
6. కష్టామూలా కోర్చి ♦ నిష్టాజరుపగలేను ♦
లక్ష్మీశ్శారదనూత ♦ స్మరియింతు నిన్నంతే
|రామా నిన్నే నమ్మితీ|

63. అ త్త వా రి యిం టి కి పం పు పా ట.

“మంగళం బంగపై-యంగనా గౌంగజే” అను పాటవరుస.

పాట.

పల్లవి:—
1. అమ్మా న్నిన్నం పేదనమ్మా అత్తవారియింటికీ |అమ్మా|

అనుపల్లవి:—
నీరజాక్షి పతితోనుండు ♦ క్షీరనీర న్యాయముగా |తల్లి|
2. అత్తామామలా ♦ నతిపీ,నాయా ♦ భావమునపూజించుమమా ♦
అతులిత సౌభాగ్యమున్న ♦ అతిథిపూజ మరువకే |అమ్మా|

3. సేవకాగణ,ముల యందు ♦ జనని భావమూనుమా ♦
సద్విద్యా నేర్చి తమ్మా ♦ సత్యమే నీభూషణం |అమ్మా|

4. పతియె గతియా♦ ఇంతి కబలా♦సతియె పతికితోడుగా♦
సంసార సాగరమున♦ నావనడుప సతియెగా |అమ్మా|

5. భూతదయనూ♦బూనుమమ్మా♦బుద్ధికుశలత నుండుమా♦
గృహకార్య కౌశలావై♦కుదురుగా చరించుమా |అమ్మా|

6. క్షమయుతా యా♦వసుమాతీవై♦నసుధకీర్తి గాంచుమా♦
సద్గ్రంథపఠనచేత ♦ కాలవిధిని ♦ గడుపుమా |అమ్మా|

7. పతికాలోచన♦మిడునెడల♦అతి చతురవతివై యుండూ♦
చుట్టమూల♦సురభివై♦సాధువర్తివై యుండుమా |అమ్మా|

8. భోజ్యమిచ్చు నెడ♦మాతవై పతి♦ నారగింపజేయుమా♦
బావమరుదుల గౌరవించి♦భ్రాతృలుగా మది,నెంచుమా
|అమ్మా|

9. మందిరమునా♦నిందిరవై యుండి♦యిందిరావరుగొల్వుమా♦
సంతుష్టవతివై యుండీ ♦ నిత్యానందము నొందుమా
|అమ్మా|

10. సర్వదాశ్రీ ♦ మంతవై మము♦ సంతసింపజేయుమా ♦
లక్ష్మి శారదాంబవరదా ♦ శ్యామలాంబ బోచుతా
|అమ్మా|

64. మనోతత్వము.

నరహరి భజన-సేయుటనరా-సేయుటనగా, సేయుటనగా"- అను పాటవరుస.

పాట.

పల్లవి:—

1. నీ మనస్సే, నీగట్టీ, చుట్టమురా ♦
ఇమ్మహిలో ♦ నీకట్టి, చుట్టమెక్కడరా |నీమనసే|
నమ్మకుమా యిమ్మహిచుట్టములా |నీమనసే|

2. నీతల్లీ నీకీడే, తోడగురా ♦
ఆడ,నీకూ, తోడ్పాటూ, కాబిడుతరమటరా ♦
సత్యామే, నీతల్లీ, గనరా ♦
తల్లి, సత్యమె, నీకూ, తోడీడా, నగురా |నీమనసే|

3. తండ్రీ, నీకెంతావరకగురా ♦
నీ,ముప్పులా ♦ తప్పింపా, నీ ♦ యబ్బాతరమటరా ♦
జ్ఞానమే, తండ్రీ నీకగురా ♦
సు,జ్ఞానామే, తండ్రీయై ♦ ఇహాపరమిచ్చునురా |నీమనసే|

4. ఇల్లాలూ, సుఖమే యిచ్చునురా ♦
అది తెచ్చిన, మెచ్చు ♦ తేకున్న, చిచ్చగురా ♦
శాంతామే సత్యామగు సతిరా ♦
యీ శాంతామే సతియై ♦ మన, శ్శాంతీ నిచ్చునురా
|నీమనసే|

5. అన్నాదమ్ములనూ, నమ్మకురా ♦
ఆలీమ టలవారె ♦ పన్నగమ్మూ, లౌదురురా ♦
ధర్మమే తో[illegible] ♦ దరుజూరా ♦
నీధర్మమే తోడై ని ♦ స్నేహుడూ పిడమురా |నీమనసే|

6. హాత్రమైన, స్నేహితుడెక్కడరా ♦
తనకూ, హాతెమానరకు ♦ మిత్రు,మూవల, శత్రువురా ♦
దయయే, నీమంచీ, మిత్రుమురా ♦
భూతాదయయే, నీకెల్లప్రుకూ, త్రా[illegible]నీడగురా |నీమనసే|

7. పుత్రూలూ, సుఖమివ్వ, గలరా ♦
నీపుత్రూలే, పరితాప ; కారకులగుదురురా ♦
క్షమయే నీ,ప్రియవమా, పుత్రుడురా ♦
యాక్షమయే, నీసుతుడై, నిన్ దరిజేర్చూ, వినరా
|నీమనసే|

8. ధనమె, పరులూ, కష్టుపుబ్బూరా ♦
లేకా.దుఃఖా ♦ మున్నదానీ ♦ దాచా దుఃఖమురా ♦
సంతుష్టే నీధనమూ, గదరా ♦
సంతుష్టియే నీకు ♦ పరమాం సుఖమిడురా |నీమనసే|

9. బంధూమిత్రూలను నమ్మకురా ♦
శమదామాదీ, షడ్గుణములై, నీ ♦ కాప్తూలగుదురురా ♦
వానినే, నమ్మీ శ్రయించుమురా ♦
లక్ష్మీశారదనుతుడౌ, శ్రీ ♦ హరి చుట్టామగురా |నీమనసే|

65. అంబమంగళహారతి.

మంగళంబు నంగవైరి-అంగనా గొనంగదే-అను పాటవరుస.

పల్లవి:—

1. మంగళంబు లందుకొనుమా♦సంగీతలోల ప్రియా♦ ఇదే |మంగ|

అనుపల్లవి:—

2. మంగళాంబ, సంగరహిత♦అంగనలందిచ్చెటి |మంగ|

చరణము:—

3. సుందరాంగులమందారామా♦ ఆందరికి నాధారమా ♦ ఇందుధర♦సుందారి యీదే♦అందుమ నాహారతీ ఇదే, |మంగ|

4. సన్నుతాంగీ ♦ కన్నాతల్లీ ♦ నిన్నెగొల్చుచున్న యీ, చిన్ని నెలతల నెల్లపుడు♦చెన్నుమీర బ్రోవుమా, ఇదే, |మంగ|

5. నీరదశ్యామాంగీ లక్ష్మీ ♦ శారదలను బ్రోవుమా, వారిజాక్షి♦వందనమిదె♦అందిశుభము గూర్చుమా, ఇదే |మంగ|

శ్రీ లక్ష్మీశారదలు.

అనుబంధము.

—♦ విఘ్నేశ్వర ప్రార్థనము ♦—

శ్లో॥ శుక్లాంబరధరంవిష్ణుం. శశివర్ణం చతుర్భుజం। ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే। అగజానన పద్మార్కం గజానన మహర్నిశం, అనేకదంతం భక్తా నా మేక దంత ముపాస్మహే॥

—♦ శివదర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ వందే, శంభు ముమాపతిం, సురగురుం, వందేజగ త్కారణం। వందే, పన్నగభూషణం, మృగధరం, వందే పశూనాంపతిం। వందే, సూర్యశశాంకవహ్నినయనం,। వందే ముకుందప్రియం।వందే భక్తజనాశ్రయంచ వరదం, వందే శివం శంకరం॥

—♦ త్రిపురసుందరీ దర్శనము చేయునపుడు పఠించునది♦—

శ్లో॥ ఓంకార పంజర సుఖీం, ఉపనిషదుద్యాన కేళి కలకంఠీం, ఆగమవిపినమయూరీం, మార్యామంతర్విభావయే గౌరీమ్.

—♦ విష్ణుదర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ శాంతాకారం, భుజగశయనం, పద్మనాభం సురేశం, విశ్వాకారం, గగనసదృశం, మేఘవర్ణం, శుభాంగం, లక్ష్మీకాంతం కమలనయనం, యోగిహృద్ధ్యానగమ్యం, వందేవిష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం॥

—♦ మహాలక్ష్మీ స్తోత్రము. ♦—

శ్లో॥ వందే లక్ష్మీంపరశివ మయీాం, శుద్ధజాంబూనదాభాం,
తేజోరూపాం, కనకవసనాం, స్వర్ణభూషోజ్వలాంగీం,
బీజాపూరం కనకకలశం, హేమపద్మందధానాం,
మాద్యాంశక్తిం సకలజననీం, విష్ణువామాంక సంస్థామ్॥

—♦ సూర్యదర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ బ్రహ్మస్వరూపముదయే, మధ్యాహ్నేతుమహేశ్వరం,
సాయంధ్యాయేత్సదా విష్ణుం, త్రిమూర్తిశ్చదివాకరః॥

—♦ సంధ్యాదీప దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ దీపంజ్యోతి పరబ్రహ్మ దీపం సర్వత మోపహాం,
దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే॥

—♦ శయనించునపుడు పఠించునది. ♦—

శ్లో॥ రామం స్కందం, హనూమంతం, వైనతేయంవృకోదరం। శయనేయః స్మరేన్నిత్యం, దుస్వప్నం తస్యనశ్యతి॥

—♦ అశ్వత్థ దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ మూలతో బ్రహ్మరూపాయ, మధ్యతోవిష్ణురూపిణే,
అగ్రతశ్శివరూపాయ, వృక్షరాజాయ తే నమః॥

—♦ తులసీ దర్శనము చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ యన్మూలే సర్వతీర్థాని, యన్మధ్యే సర్వదేవతాః,
యదగ్రే సర్వవేదాశ్చ తులసీం, త్వాం, నమామ్యహం॥

—♦ భోజనాత్పరమందు, పఠించునది. ♦—

శ్లో॥ అగస్త్యం కుంభకర్ణంచ, శమ్యంచ బడబానలం,
ఆహారపరిణామార్థం, స్మరామించ వృకోదరం॥

—♦ ఔషధసేవ చేయునపుడు పఠించునది. ♦—

శ్లో॥ ధన్వంత్రి గుణం గరుత్మంతిం, ఫణిరాజంచ కౌస్తుభం,
అచ్యుతం చామృతం చంద్రం, స్మరేదౌషధకర్మణి॥

శ్రీ జగన్నాథాష్టకము.

1. కదాచిత్కాళిందీ తటవిపిన సంగీతకవరో।
ముదాగోపీనారీ వదనకమలాస్వాదుమధుపః।
రమాశంభు బ్రహ్మామరపతి గణేశార్చితపదో।
జగన్నాధస్వామీ నయనపథగామీ భవతుమే॥
2. భుజే సవ్యే వేణుం శిరసి శిఖిపింఛం కటితటే।
దుకూలం నేత్రాంతే సహచర కటాక్షం విదధతే।
సదాశ్రీమ ద్బృందావనవసతి లీలాపరిచయో।
జగన్నాధస్వామీ॥
3. మహాంభోధేస్తీరే కనకరుచిరే నీలశిఖరే।
వసన్ప్రాసాదాంతస్సహజ బలభద్రేణ బలినా।
సుభద్రామధ్యస్థస్సకలసుర సేవావసరదో।
జగన్నాథస్వామీ॥

4. కథాపారావారస్సజల జలదశ్రేణి రుచిరో।
రమావాణీ సోమస్ఫురదమల పద్మోద్భవముఖైః।
సురేంద్రైరారాధ్యః శ్రుతిగణ శిఖాగీత చరితో।
జగన్నాథస్వామీ॥

5. రథారూఢో గచ్ఛన్పథి మిలితభూదేవ పటలైః।
స్తుతిప్రాదుర్భావం ప్రతిపద ముపాకర్ణ్య సదయః।
దయాసింధుర్బంధు స్సకల జగతాం సింధుసుతయా।
జగన్నాథస్వామీ॥

6. పరబ్రహ్మాపీడః కువలయదళోత్ఫుల్లనయనో।
నివాసీ నీలాద్రౌ నిహిత చరణోనంత శిరసి।
రసానందో రాధా సరసవపు రాలింగన సుఖో।
జగన్నాథస్వామీ॥

7. నవైప్రార్థ్యం రాజ్యం నచ కనకతాం భోగవిభవం।
నయాచేహం రమ్యాం నిఖిలజనకామ్యాం వరవధూమ్।
సదాకాలే కాలే ప్రమథపతినా గీతచరితో।
జగన్నాథస్వామీ॥

8. హరత్వం సంసారం ద్రుతతరమసారం సురపతే।
హరత్వం పాపానాం వితతిమపరాం యాదవపతే।
అహోదీనానాథం నిహితమచలం నిశ్చితపదం।
జగన్నాథస్వామీ నయనపథగామీ భవతుమే॥

శ్రీ అన్నపూర్ణాష్టకము.

1. నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ|
నిర్ధూతాఖిల ఘోరపావనకరీ ప్రత్యక్షమాహేశ్వరీ|
ప్రాలేయాచలవంశపావనకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాం దేహికృపావలంబనకరే మాతాన్నపూర్ణేశ్వరీ||

2. నానారత్నవిచిత్రభూషణకరీ హేమాంబరాడంబరీ|
ముక్తాహార విడంబమాన విలసద్వక్షోజకుంభాంతరీ|
కాశ్మీరాగరువాసితాంగరుచిరే కాశీపురాధీశ్వరీ|
భిక్షాం దేహికృపా||

3. యోగానందకరీ రిపుక్షయకరీ ధర్మైక నిష్ఠాకరీ|
చంద్రార్కానల భాసమాన లహరీ త్రైలోక్యరక్షాకరీ|
సర్వైశ్వర్యకరీ తపః ఫలకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాం దేహి||

4. కైలాసాచల కందరాలయకరీ గౌరీహ్యుమా శాంకరీ|
కౌమారీనిగమార్థగోచరకరీ హ్యోంకారబీజాక్షరీ|
మోక్షద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాం దేహికృపా||

5. దృశ్యాదృశ్య విభూతిపావనకరీ బ్రహ్మాండ భాండోదరీ|
లీలానాటకసూత్రఖేలనకరే విజ్ఞాన దీప్తాంకురే|
శ్రీవిశ్వేశమనః ప్రమోదనకరీ కాశీపురాధీశ్వరీ|
భిక్షాం దేహి||

6. ఆదిక్షాంత సమస్తవర్ణనకరీ శంభుప్రియే శాంకరీ।
కాశ్మీరే త్రిపురేశ్వరీ త్రిణయనీవిశ్వేశ్వరీ శ్రీధరీ।
స్వర్గద్వారకవాటపాటనకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి॥

7. ఉర్వీసర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ।
నారీనీలసమానకుంతలధరీ నిత్యాన్నదానేశ్వరీ।
సాక్షాన్మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి॥

8. దేవీసర్వ విచిత్రరత్నచితా దాక్షాయణీ సుందరీ।
వామాస్వాదుపయోధర ప్రియకరీసౌభాగ్యమాహేశ్వరీ।
భక్తాభీష్టకరీ దశాశుభకరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి॥

9. చంద్రార్కానలకోటి కోటిసదృశా చంద్రాంశుబింబాధరీ
చంద్రార్కాగ్నిసమానకుండలధరీ చంద్రార్కవర్ణేశ్వరీ।
మాలాపుస్తకపాశ సాంకుశధరీ కాశీపురాధీశ్వరీ।
భిక్షాం దేహి॥

10. క్షత్రత్రాణకరీ సదాశివకరీ మాతాకృపాసాగరీ।
సాక్షాన్మోక్షకరీ సదాశివకరీ విశ్వేశ్వర శ్రీధరీ।
దక్షాక్రందకరీ నిరామయకరీ కాశీపురాధీశ్వరీ;
భిక్షాం దేహి॥

11. అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణవల్లభే।
జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాందేహిచ పార్వతి॥

12. మాతాచపార్వతీ దేవీ పితాదేవో మహేశ్వరః।
బాంధవాశ్శివ భక్తాశ్చ స్వదేశో భువనత్రయం॥

—♦ రామాయణ కథాసంగ్రహము ♦—

శ్లో॥ఆదౌ రామ తపోవనాది గమనంహత్వామృగం కాంచనమ్
వైదేహీహరణం,జటాయు మరణం,సుగ్రీవసంభాషణమ్
వాలీనిగ్రహణం, సముద్రతరణం, లంకాపురీదాహనమ్।
పశ్చాద్రావణ కుంభకర్ణ హననం, త్వేతద్ధిరామా
యణమ్॥

—♦ శ్రీ లక్ష్మీదేవీ ప్రార్థనము. ♦—

శ్లో॥ లక్ష్మీంక్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం।
శ్రీమన్మంద కటాక్ష లబ్ధవిభవబ్రహ్మేంద్ర గంగాధరం,
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద।
ప్రియామ్॥

శ్రీ రా జ రా జే శ్వ ర్య ష్ట క ము.

1. అంబా శాంభవి చంద్రమౌళి రబలాపర్ణా ఉమాపార్వతీ
కాళీహైమవతీశివాత్రిణయినీ కాత్యాయనీ భైరవీ।

లక్ష్మీ శారదా-గీతములు.

[illegible]నవ[illegible]నా శుభకరీ సామ్రాజ్యలక్ష్మీ ప్రః
చిద్రూపీ పర[illegible]తా భగవతీ శ్రీరాజ రాజేశ్వరీ॥

2. అంబా మో[illegible] దేవతా త్రిభువనీ ఆనంద సంధాయి
[illegible]ణి వేణు మురళీగాన ప్రియాలోలినీ।
కల్యాణి ఉడురాజ బింబవదనా ధూమ్రాక్షసంహారి
చిద్రూపీ పర దేవతా భగవతీ శ్రీరాజ రాజేశ్వరీ॥

3. అంబా నూపురరత్న కంకణధరీ కేయూరహారావళీ
జాతీచంపక వైజయంతిలహరీ గ్రైవేయ వైరాజిత
వీణావేణు వినోదమండితకరా వీరాసనాసంస్థితా।
చిద్రూపీ॥

4. అంబా రౌద్రిణి భద్రకాళి భగళాజ్వాలాముఖీ వైష్ణవీ
బ్రహ్మాణీత్రిపురాంతకీ సురసుతా దేదీప్యమానోజ్వలా
చాముండాశ్రిత రక్షపోషజననీ దాక్షాయణీ వల్లవీ।
చిద్రూపీ-రాజేశ్వరీ॥

5. అంబాశూలధనుః కుశాంకుశధరీ అర్ధేందు బింబాధర
వారాహీమధుకైటభ ప్రశమనీ వాణీ రమాసేవితే
మల్లాద్యాసురమూక దైత్యమథనీ మాహేశ్వరీచాంబి
చిద్రూపీ-రాజేశ్వరీ॥

6. అంబాసృష్టి వినాశపాలనకరీ ఆర్యావిశంశోభితా।
గాయత్రీ ప్ర[illegible] సంధీక్ష
ఓంకారీ వినుతాసు[illegible]ద్దండ దైత్యాపహ
చిద్రూపీ-రాజేశ్వరీ॥